
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

3



శ్రీ పొట్టిశ్రీరాములు **నెల్లూరు** జిల్లా వార్తలు

శుక్రవారం 13 జూన్ 2025



'అన్నీ అనుకూలించాయి. పూత కూడా బాగుంది. దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చు.' అని సంబరపడిన మామిడి సాగుదారులపై ప్రకృతి నీళ్లు చల్లింది. ఈ నెల మొదటివారంలో ఈదురు గాలులతో వర్షం కురవడం.. ఆ తర్వాత 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో అప్పటికే పక్వానికి వచ్చిన బంగినపల్లి మామిడి ఉక్కపోతకు గురై ఒక్కసారిగా పంట చేతి కొచ్చింది. బయట వ్యాపారుల జాడలేక స్థానికంగా జాతీయ రాహదారిపై పండ్ల దుకాణాల్లో, ఉలవపాడు పండు మామిడి మార్కెట్ వద్ద ట్రేలలో పెట్టి రూ.250 చొప్పున అమ్ముకునే పరిస్థితి దాపురించింది. పైగా కాయలో తెల్లని పురుగు ఏర్పడటంతో కొద్దిపాటి వ్యాపారులు కూడా మొహం చాటేశారు. ఇది చాలదన్నట్టు ఇక్కడ నుంచి ఎగుమతులు లేకపోవడంతో బెంగళూరు రకం మామిడి చెట్లకే పరిమితమై పండి రాలిపోతున్నాయి.

6

'బంగినపల్లి' బెంగ!

మామిడిపై ప్రతికూల వాతావరణ ప్రభావం

ధర లేక చెట్లకే కాయలను వదిలేస్తున్న రైతులు




ఎగుమతుల కోసం మామిడి కాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

'సోమశిల'లో తగ్గుతున్న నీటి నిల్వ

నీటి సంరక్షణపై చర్యలు అనివార్యం

అనంతసాగరం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సోమశిల జలాశయంలో నీటినిల్వ రోజురోజుకు తగ్గుముఖం పడుతోంది. రెండవ పంట కింద డెల్టా, నాన్‌డెల్టాకు కొన్ని రోజులుగా నీరు సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. కాగా కొన్ని చోట్ల ఇంకా వ్యవసాయ పనులు ఊపందుకోలేదు. ఈక్రమంలో సాగునీరు వృథా అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి నీటి సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉండగా ఆ దిశగా చర్యలు కనిపించడం లేదు. మరోవైపు ఎండ తీవ్రత వల్ల గడిచిన కొంతకాలంగా ప్రాజెక్టులో నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది. ఉష్ణోగ్రతను బట్టి సగటున 150 నుంచి 250 క్యూసెక్కుల ఆవిరి అవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇక డెల్టా, నాన్‌డెల్టా, ఆవిరి మొత్తం కలిపి సుమారు అర టీఎంసీ నీరు ఖర్చవుతుంది. ఈ క్రమంలో చివరి ఆయకట్టు నీరిచ్చి పంట చేతికందాలంటే నీటి సంరక్షణ పాటించాల్సిన అవసరం వుంది. కాగా, ప్రస్తుతం ఇన్‌ఫ్లో 101 క్యూసెక్కుల నీరు వస్తుండగా 39.055 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పెన్నాడెల్టాకు 3,850, ఉత్తర కాలువకు 300, దక్షిణ కాలువకు 350 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.



సోమశిల జలాశయంలో నీరు



కందుకూరులో విజయోత్సవ ర్యాలీ

'తల్లికి వందనం' నగదు నేడు జమ

జిల్లాలో 2,48,176 మంది విద్యార్థులకు లబ్ధి

నెల్లూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తల్లులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న శుభ ఘడియలు రానే వచ్చాయి. ఇచ్చిన మాట ప్రకారం విద్యాసంవత్సరం మొదటి రోజే కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం అమలు చేసింది. ఉదయం ఈ పథకానికి సంబంధించిన జీఓ విడుదల చేయగా సాయంత్రం బ్యాంకులకు డబ్బులు పంపారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రంలోపు తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కానుంది. ఇంట్లో ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకునే పిల్లలు ఎంత మంది ఉంటే అంత మందికి ఈ పథకం కింద ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున జమ కానుంది.

● **భారీగా లబ్ధిదారుల సంఖ్య**

ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి విద్యా సాయం అందిస్తామని ఎన్నికలకు ముందు కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ ప్రకారం లబ్ధిదారుల సంఖ్య గతానికంటే చాలా ఎక్కువగా పెరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో జిల్లాలో 1.9 లక్షల మంది పిల్లలకు అమ్మఒడి కింద సాయం అందజేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 2,48,176 చేరింది. తల్లుల సంఖ్య 1,62,975గా గుర్తించారు. శుక్రవారం ఈ తల్లుల ఖాతాలో నగదు జమ కానుంది. ఇప్పుడు ప్రకటించిన లబ్ధిదారుల సంఖ్య 2వ తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరానికి చెందిన విద్యార్థులు మాత్రమే. ఒకటవ తరగతి, ఇంటర్ 2వ సంవత్సరానికి చెందిన విద్యార్థులకు అడ్మిషన్లు పూర్తయ్యాక తరువాత ఇస్తారు. వీటిని కలుపుకుంటే లబ్ధిదారుల సంఖ్య మరింత పెరగనుంది.

ఊరూరా సంబరాలు

ఏడాది పాలనపై తమ్ముళ్లలో ఆనందం

నెల్లూరురూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలన పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు జిల్లావ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నాయి. టీడీపీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో బాణసంచా కాల్చి, కేకులు కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు. నెల్లూరులోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు కార్యకర్తల నడుమ భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరాక అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం పరుగులుపెడుతున్నాయని అన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక స్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది క్రితం సీఎంగా చంద్రబాబు అధికారాన్ని తీసుకునే సమయానికి రాష్ట్ర పరిస్థితి అయోమయంగా ఉందని, తన అపారమైన అనుభవంతో ఒక్కొక్కటిగా గాడినపెడుతూ వస్తున్నారని చెప్పారు. అనంతరం విజయోత్సవ సంబరాలు నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, రూప్‌కుమార్, రాజానాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్‌ఖాన్, అచ్యుత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కావలిలో నాయకుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎంపీ వేమిరెడ్డి పక్కన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తదితరులు



మర్రిపాడులో బాణసంచా పేలుళ్లు

రోడ్లు బాగు చేయండి

జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో సభ్యులు

నెల్లూరు (జడ్పీ), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : 'గతంలో టెండర్లు పిలిచిన రోడ్ల పనులు ప్రారంభం కాలేదు. కూటమి ప్రభుత్వం రాగానే టెండర్లను ఆపివేశారు. ఆ రోడ్లు అధ్వానంగా తయారై ఉన్నాయి. వాటికి వెంటనే టెండర్లను పిలిచి రోడ్లను బాగుచేయండి.' అని జిల్లా పరిషత్ సభ్యులు విన్నవించారు. జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన గురువారం జడ్పీ కార్యాలయంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా మర్రిపాడు, కలువాయి, కావలి, వింజమూరు జడ్పీటీసీ సభ్యులు సుధాకర్ రెడ్డి, అనీల్‌రెడ్డి, రాఘవులు, బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గతంలో టెండర్లు పిలిచిన రోడ్లకు మళ్ళీ టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించాలన్నారు. మర్రిపాడు జడ్పీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేసి కాంట్రాక్టర్లను ఆదుకోవాలన్నారు. దీనిపై జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు పోటీపడేవారని, బిల్లులు రాకపోతుండడంతో పనులంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. సమావేశానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హాజరుకాపోవడంతో సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నా తాము సమస్యలు చెప్పి ప్రయోజనమేముందని సభ్యులు సుధాకర్‌రెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో సమావేశానికి హాజరైన ఈఈ సమాధానమిస్తూ విజయవాడలో సమావేశం ఉన్నందున, కలెక్టర్ సూచనల మేరకు ఎస్‌ఈ అక్కడకి వెళ్లారని, అందుకే రాలేకపోయారని తెలిపారు. దీంతో చైర్‌పర్సన్ మాట్లాడుతూ వచ్చే సమావేశానికి ఖచ్చితంగా హాజరుకావాలని చెప్పారు. అనంతరం పారిశుధ్యం, హౌసింగ్, విద్య, వైద్యం, స్త్రీ, శిశు, సంక్షేమం, సాంఘిక సంక్షేమ శాఖలపై చర్చించారు.



జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న చైర్మపర్సన్ అరుణమ్మ తదితరులు

● **ఆ ఏఈపై చర్యలు తీసుకోరా!**

నెల్లూరు రూరల్ మండలంలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై పంచాయతీరాజ్ ఏఈపై చర్య తీసుకోవాలని గత జడ్పీ సమావేశంలో తాను ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని చైర్‌పర్సన్ అరుణమ్మ అధికారులను ప్రశ్నించారు. ఏఈ నుంచి వివరణ తీసుకుని కలెక్టర్‌కు పంపుతున్నామని ఈఈ సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి సీఈవో మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఫలితాల్లో 13వ స్థానం

● **జిల్లాలో 77.55 శాతం ఉత్తీర్ణత**

నెల్లూరు (విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా 77.55 శాతం ఉత్తీర్ణతతో 13వ స్థానంలో నిలిచింది. మే 19 నుంచి 28వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగ్గా, వేగవంతంగా మూల్యాంకనం పూర్తిచేసి గురువారం ఫలితాలను విడుదల చేశారు. జిల్లాలో 4690 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, 3,637 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 2,040 మంది బాలురు (74.97 శాతం), 1597 మంది బాలికలు (81.11 శాతం) ఉన్నారు. గత ఏడాది కూడా ఫలితాల్లో 13వ స్థానం సాధించడం గమనార్హం. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు త్వరలోనే ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందచేస్తామని, ఇంటర్‌లో చేరేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. 4 రోజుల తర్వాత అధికారిక వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉంచుతారన్నారు.

● **రీకౌంటింగ్ కోసం..**

పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఈ నెల 19వతేదీ లోపల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ బాలాజీరావు తెలిపారు. ఒక్కో సబ్జెక్టుకు రూ.500లను సీఎఫ్‌ఎంఎస్ చలానా ద్వారా చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే రీవెరిఫికేషన్ ద్వారా జవాబు పత్రం నకలు కావాల్సినవారు సీఎఫ్‌ఎంఎస్ ద్వారా వెయ్యి రూపాయలు చలానా రూపంలో చెల్లించాలని తెలిపారు. రీ వెరిఫికేషన్ ద్వారా జవాబు పత్రం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తిరిగి రీకౌంటింగ్ కోసం విడిగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

నేడు కాకాణి బెయిల్‌పై విచారణ

నెల్లూరు (లీగల్), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, ఎస్టీ, అక్రమ మైనింగ్, పేలుడు పదార్థాల నిషేధచట్టం కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం వాదనలు జరగనున్నాయి. బెయిల్‌కు సంబంధించి గురువారం విచారణ జరగాల్సి ఉండగా, ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సెలవులో ఉన్నారు. దీంతో శుక్రవారం జడ్జి బాధ్యతలు చేపట్టనుండటంతో విచారణ జరగనుంది.

జిల్లాలో 7,184 చోట్ల

14న యోగా ప్రదర్శనలు

నెల్లూరు (విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గుర్తించిన 7,184 ప్రదేశాల్లో ఈ నెల 14వ తేదీన యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. గురువారం జిల్లా అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలను భాగస్వాములను చేసి యోగా ప్రదర్శనలు చేపట్టి ఫొటోలను యోగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇందులోభాగంగా కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9.30 గటలకు యోగాపై పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. విజేతలు విజయవాడలో జరిగే రాష్ట్ర యోగా పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తే ప్రభుత్వం లక్ష రూపాయల నగదు అందచేస్తుందని తెలిపారు.

మోగిన బడిగంటలు

● పునఃప్రారంభమైన పాఠశాలలు

● అసౌకర్యాల నడుమే తరగతుల ప్రారంభం



పిల్లలను స్కూలుకు తీసుకెళుతున్న ఓ తండ్రి



విద్యార్థినికి విద్యార్థి మిత్ర కిట్‌లను పంపిణీ చేస్తున్న సమగ్రశిక్ష అధికారులు

నెల్లూరు(విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సుదీర్ఘ విరామం తర్వాత పాఠశాలల తలుపులు తెరుచుకున్నాయి. వేసవిలో ఆటపాటలతో ఎంజాయ్ చేసిన విద్యార్థులు బడిబాట పట్టారు. తొలిరోజు తరగతులు నామమాత్రంగా కొనసాగాయి. జిల్లాలో 4,486 పాఠశాలలు ఉండగా 3,96,729 మంది విద్యార్థులు చదువుతున్నారు. తొలిరోజున దాదాపు 80 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గదులన్నీ దుమ్మూ, ధూళితో అపరిశుభ్రంగా కనిపించాయి. స్వీపర్లు లేకపోవడతో విద్యార్థులు, ఉపాధ్యాయులే శుభ్రపరిచారు. అనంతరం నిర్వహించిన స్వాగతోత్సవాల్లో విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. నూతనంగా పాఠశాలల్లో చేరే విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించారు. విద్యాశాఖ లెక్కల ప్రకారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, టీచర్లు కలిపి 7వేల మంది, 90వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. కాగా, అత్యధిక పాఠశాలల్లో నాడు-నేడు (తాజాగా మనబడి-మనభవిష్యత్) పనులు జరుగుతుండడంతో పాఠశాల వాతావరణం అంతా గందరగోళంగా ఉంది. మరికొన్ని పాఠశాలల్లో అయితే పాత గదుల్లోనే తరగతులు పూర్తి చేశారు. ఉపాధ్యాయ బదిలీలు జరగడంతో బదిలీ అయిన ఉపాధ్యాయులు కొత్త పాఠశాలలకు వెళ్లగా ఇంకా ఉత్తర్వులు రాని ఉపాధ్యాయులు మాత్రం పలు పాఠశాలల్లో గైర్హాజరయ్యారు.

● **'ప్రైవేట్'లో అడ్మిషన్ల హడావుడి**

జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో తొలిరోజు అడ్మిషన్ల హడావుడి కనిపించింది. విద్యార్థులను ఆయా పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఫీజులు చెల్లిస్తూ, పుస్తకాలు కొనుగోలు చేస్తూ కనిపించారు. తొలిరోజు కావడం, నాలుగురోజల పాటు ఒంటిపూట బడులు నిర్వహిస్తుండడంతో విద్యార్థులకు తరగతుల నిర్వహణ లేకుండా కేవలం పరిచయ కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలకు తొలిసారి వెళ్లే విద్యార్థులు మారాం చేస్తూ కనిపించారు.

● **2,613 పాఠశాలల్లో విద్యార్థి మిత్ర**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర పథకంలో భాగంగా జిల్లాలోని 2,613 పాఠశాలల్లో తొలివిడతగా ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు, పిక్టోరియల్ డిక్షనరీలు పంపిణీ చేసినట్లు సమగ్రశిక్ష ఏపీసీ డి.వెంకటసుబ్బయ్య తెలిపారు. నగరంలోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.సుధీర్‌బాబు, సీఎంఓ కె.పెంచలయ్య, ఏపీఓ ప్రసాద్, ఎంఈఓ మురళీధర్, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



లింగసముద్రం : వెంగళాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలలకు సామూహిక అక్షరాభ్యాసం





భోజన విరామ సమయంలో తన కుమార్తెకు గోరుముద్దలు పెడుతున్న ఓ తల్లి

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	124
స్కిన్ చికెన్	220
స్కిన్‌లెస్	246

కోడిగుడ్ల ధర (100): 550

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9373
వెండి కిలో ధర	రూ. 107700
వెండి ఒక గ్రాము	రూ.110.70

కాలువల్లో పూడిక వేగంగా తీయాలి : కమిషనర్ నందన్

నెల్లూరు(సిటీ), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని కాలువల్లో పూడికతీత పనులు వేగంగా జరగాలని నగర కమిషనర్ నందన్ ఆదేశించారు. పలు డివిజన్లలో జరుగుతున్న డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులను ఆయన గురువారం పరిశీలించారు. భగత్‌సింగ్‌కాలనీలో సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం డ్రైవర్స్ కాలనీ, వనంతోపు ప్రాంతాల్లో పర్యటించారు. వీఆర్ హైస్కూల్ అభివృద్ధి పనులను పరిశీలించారు. యోగాంధ్రపై విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలో గర్భకోశ వ్యాధులపై వైద్య శిబిరం నిర్వహించారు.

మలేరియా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● జిల్లా మలేరియా సహాయ అధికారి నాగార్జునరావు

నెల్లూరు (వైద్యం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రజలు మలేరియా వ్యాధికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా నివారణ విభాగం సహాయ అధికారి నాగార్జున రావు సూచించారు. గురువారం నగరంలోని ఆకుతోట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా నివారణ మాసోత్సవాలు నిర్వహించారు. ప్రతి ఇంటిని పరిశీలించి నీటి నిల్వలను ఖాళీ చేయించారు. నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. విపరీతమైన చలి, జ్వరం ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా విభాగం అధికారులు శాంసన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

యూరాలజీ వ్యాధులకు అత్యాధునిక చికిత్సలు

నెల్లూరు (వైద్యం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో మూత్రాశయం, మూత్రనాళాలు, పురుషులలో వృషణాలు, ప్రొస్టేట్ గ్రంధి, శిశ్నం సంబంధ వ్యాధులకు అత్యాధునిక వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ గోకుల్ నచికేత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడితే తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయని వీటిని మందులతో, లేజర్ కిరణాలతో కరిగించటం, శస్త్రచికిత్స ద్వారా తొలగిస్తామని తెలిపారు.

'రైల్వేకోడూరుకు బస్సు తిప్పండి'

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ నెల్లూరు ప్రధాన బస్టాండు నుంచి రైల్వేకోడూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని, బస్టాండులో బుక్‌స్టాల్ ఏర్పాటు చేయాలని నగరంలోని మూలాపేటకు చెందిన అంకయ్య అనే ప్రయాణికుడు కోరారు. నెల్లూరు 1వ డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరిగింది. డీఎం మురళీకృష్ణ ప్రయాణికుల ఫిర్యాదులు, సమస్యలకు సమాధానమిచ్చారు. ఉన్నతాధి కారులతో మాట్లాడి రైల్వేకోడూరుకు బస్సు ఏర్పాటుకు ప్రయత్నిస్తానని చెప్పారు. రామన్నపాలెం రోడ్డు, కోవూరు సాయిబాబా గుడి వద్ద బస్సులు ఫ్లైఓవర్ పైనుంచి వెళుతున్నాయని, కింద నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రామన్నపాలేనికి చెందిన శ్రీసాగర్ కోరారు. నెల్లూరు-2, కావలి డిపోల అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని డీఎం హామీ ఇచ్చారు. నగరంలోని ఆత్మకూరు బస్టాండు నుంచి మినీబైపాస్ మీదుగా సుందరయ్య కాలనీకి బస్సులు నడపాలని బీవీనగర్‌కు చెందిన ఏడీ శర్మ కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి బస్సు నడిపేలా చూస్తామని డీఎం తెలిపారు.

ప్రజలు నచ్చే, మెచ్చేలా పాలన

● ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు (వైద్యం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా ఉందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం విజయోత్సవం జరిపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్‌కట్ చేశారు. అజీజ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర అధోగతి పాలైందని చెప్పారు. కానీ, కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టిందని, రాష్ట్రానికి వేలకోట్ల పెట్టుబడులు తీసుకు వచ్చి ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న రైతులను ఆదుకునేందుకు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని వెల్లడించారు. రాబోయే కాలంలో మళ్లీ కూటమిని అధికారంలోకి తెచ్చి దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాళ్లపాక అనూరాధ, జెన్ని రమణయ్య, రాజానాయుడు, పెంచలరావు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న అజీజ్, నాయకులు

● మంత్రి నారాయణ కార్యాలయంలో సంబరాలు

రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలనపై నగరంలోని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో గురువారం సంబరాలు జరిగాయి. 12 కిలోల కేక్‌ను టీడీపీ నాయకులు కట్ చేసి అందరికీ పంచారు. నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, విజేతరెడ్డి, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

● విధ్వంసం నుంచి వికాసం వైపు...

రాష్ట్రంలో విధ్వంసం నుంచి వికాసంవైపు పాలన సాగుతోందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు అన్నారు. గురువారం నగరంలోని ములుముడి బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలనపై సంబరాలు జరిగాయి. కేక్‌కట్ చేసి అందరికీ పంచారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ 47 డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ గణేష్‌కుమార్, నాయకులు ఇంతియాజ్, నూర్‌బాషా, బాబర్, కలవకుంట భాస్కర్, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ట్రెజరీ అధికారులకు సన్మానం

నెల్లూరు (హరనాథపురం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీ అయిన ఎస్టీవో, అకౌంటెంట్లను ఆ కార్యాలయ అధికారులు, సిబ్బంది గురువారం కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నెల్లూరు ఎస్టీవో ఎస్కే అఫ్రోజ్ బాషా ఆత్మకూరుకు బదిలీ అయ్యారు. ఆ కార్యాలయంలోనే పనిచేస్తున్న సీనియర్ అకౌంటెంట్లు పీ మధుబాబు, బీ యుగంధర్, వీ శ్రీకాంత్, ప్రసాద్‌లు కోవూరు, కావలి, బుచ్చి ట్రెజరీలకు బదిలీ అయ్యారు. వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటీవో అహ్మద్, ఏపీటీఎస్ఏ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, జీ రేవతి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'వాత్సల్య'కు రూ.1లక్ష విరాళం

నెల్లూరు (హరనాథపురం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని వాత్సల్య అనాథ శరణాలయానికి నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ టీ కోటేశ్వరరావు, రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ టీ లక్ష్మీ దంపతులు గురువారం రూ.లక్ష విరాళం అందజేశారు. బాలికలకు వాత్సల్యలో సంస్కారవంతమైన విద్య అందుతుందన్నారు. సంస్థ ఆర్గనైజేషన్ కార్యదర్శి జీవీ సాంబశివరావు మాట్లాడుతూ డాక్టర్ కోటేశ్వర రావు దంపతులు ఎంతో కాలంగా వాత్సల్య ఆశ్రమ నిర్వహణకు ఆర్థిక సహకారం అందిస్తున్నారని తెలిపారు.



విరాళం చెక్కు అందజేస్తున్న కోటేశ్వరరావు దంపతులు

మూడేళ్ల పాపకు ఎండోస్కోపీ స్టంటింగ్

నెల్లూరు (వైద్యం), జూన్ 12 (ఆంధ్ర జ్యోతి) : నగరంలోని నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మూడేళ్ల చిన్నారికి ఎండోస్కోపీ స్టంటింగ్ చికిత్స విజయ వంతమైంది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. ప్రకాశం జిల్లా పామూరుకు చెందిన ఓబుల లక్ష్మీదేవి (3) క్లోమ గ్రంధి సమస్య ఉన్నట్లు గుర్తించామన్నారు. ఎండో స్కోపీ ద్వారా ఎలాంటి నొప్పి, రక్తస్రావం లేకుండా శస్త్రచికిత్స చేసి స్టంట్ వేసినట్లు తెలిపారు. ఆసుపత్రి అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, అరుణ్‌కాంత్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తిపై దాడి : కేసు నమోదు

వెంకటాచలం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎగువమిట్ట గ్రామంలో ఒక వ్యక్తిపై మద్యం మత్తులో ఉన్న మరో వ్యక్తి కర్రతో దాడిచేసి గాయపరిచాడు. ఈఘటనపై బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎగువమిట్టకు చెందిన నెల్లిపూడి రవి తన ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తి బయటకు వెళ్దామని పిలిచి వ్యవసాయ పొలాల వద్దకు తీసుకుని వెళ్లాడు. అక్కడ బాలాజీ మద్యం సేవించిన అనంతరం రవిపై కర్రతో దాడిచేయడంతో గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించారు. బాధితుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సమస్యలకు ప్రత్యేక నెంబర్లు

నెల్లూరు (జడ్పీ), జూన్ 12(ఆంధ్రజ్యోతి): నగరంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాంతాల వారీగా ఫీజు ఆఫ్ కాల్ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ గురువారం తెలిపారు. టౌన్, డివిజన్ అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెపై నెంబర్లను రాసి ఉంచాలని ఆదేశించారు. ఏకే నగర్ సెక్షనుకు 9490615250, బీవీ నగర్‌కు 9491044672, ఇండస్ట్రియల్ ఎస్టేట్ 9490615251, హరనాథపురం 9490615258, స్టోన్ హౌస్‌పేట 8332987174, కిసాన్‌నగర్ 9490615256, రామ్మూర్తి నగర్ 9490615257, వెంకటేశ్వర పురం 7382600106, డైకస్‌రోడ్ 9490611544, రాజేంద్రనగర్ 9490615253, కోటమిట్ట 8333900474, టౌన్‌హాలు సెక్షన్‌కు 9490611545 నెంబర్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. వీటితోపాటు టోల్‌ఫ్రీ నెంబర్ 1912 అందుబాటులో ఉంటుందని, ఎక్కడ సమస్యలున్నా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

ఎరుకలను దొంగలంటే సహించం

● జిల్లా అధ్యక్షుడు శివ

నెల్లూరు (సాంస్కృతికం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఎరుకలవాళ్లను దొంగలు అంటే సహించేది లేదని ఏపీ ఎరుకుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నలగొండ్ల శివ తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఎరుకుల సంఘీయులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 800 కాలనీల్లో ఎరుకలు నివసిస్తున్నారని తెలిపారు. ఎరుకుల వాళ్లంటే ఏకలవ్య వారసులమని, త్యాగానికి, నిజాయితీ నిబద్ధతకు మారుపేరన్నారు. అలాంటి తమను కొందరు దొంగలుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కట్ట రామారావు, వర్కింగ్ చైర్మన్ బండి బుజ్జయ్య, గౌరవాధ్యక్షుడు కట్ట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ నగర్‌లో 'అమ్మకు ఒక మొక్క'

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నగరంలో స్టోన్‌హౌస్‌పేట పరిధిలోని రంగనాథ నగర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కోనూరు వెంకట సుధీర్ గురువారం అమ్మకు ఒక మొక్క కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీపీఎస్ మాధవ్ హాజరై మొక్కలు నాటారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన అమ్మకు ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరిట ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్ తదితరులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నెల్లూరు(విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నిత్యం యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని నారాయణ మెడికల్ కళాశాల ఏజీఎం సీహెచ్ భాస్కర్‌రెడ్డి అన్నారు. సెట్నల్, ది వీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరులోని శేష పాఠశాలలో గురువారం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. మారిన జీవనశైలికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. అనంతరం యోగా మాస్టర్ పెంచలయ్య అందరితో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు వేణుగోపాల్, జీజీహెచ్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ బీ సురేంద్ర, పాఠశాల కరస్పాండెంట్ ఆదిశేషయ్య, సెట్నల్ మేనేజర్ వీ శ్రీనివాసరావు, కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు, స్థానికులు

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కూటమితోనే సాధ్యం

కొడవలూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వంతో సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లునాయుడు అన్నారు. కొడవలూరు ప్రధాన కూడలిలో గురువారం కూటమి ప్రభుత్వ ఏడాది సంబరాలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి, పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిందని, ఏడాది పాలన ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కరకటి మల్లికార్జున, ఏకొల్లు వంశీధర్‌రెడ్డి, భూలోకం విజయ్‌కుమార్, వినీల్‌రెడ్డి, చెముకుల వెంకయ్య, సూర్య, పీ.ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నేతల సంబరాలు



కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకులు.

రాపూరు, (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో రాపూరు టీడీపీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, నాయకులు చెన్ను భాస్కర్‌రెడ్డి, గజరా వేణుగోపాల్, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, మధురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

వెంకటాచలం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కసుమూరు పంచాయతీ పరిధిలో గురువారం అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేపట్టారు. సీడీపీవో విజయలక్ష్మీ ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఆరేళ్ల లోపు పిల్లలందరూ అంగన్‌వాడీ కేంద్రానికి హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు మాధవి, శైలజ, లక్ష్మీ పాల్గొన్నారు.

ఏడాదిలో రూ. 121 కోట్లతో

685 అభివృద్ధి పనులు

● ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మనుబోలు, (ఆంధ్రజ్యోతి): సర్వేపల్లి నియోజకవర్గంలో ఏడాదిలో రూ. 121 కోట్లతో 685 అభివృద్ధి పనులు చేశామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బండేపల్లి గ్రామంలో తల్లికి వందనం, ఏడాది సుపరిపాలనపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో వ్యవస్థలను నాశ నం చేసిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చాలా దుర్మార్గాలు చేశారన్నారు. ఒక్కో వ్యవస్థను సరిచేసి గాడిలో పెడుతున్నామన్నారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందన్నారు. మండలంలో ఈ పథకం కింద 4267 మంది పిల్లలకు రూ.15వేలు చొప్పున రూ.6.40కోట్లు ఇస్తున్నామన్నారు. త్వర లోనే పిల్లల తల్లుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయన్నారు. అంతకుముందు అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతుల కోసం 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, నాయకులు రామకృష్ణయ్య, మస్తాన్‌నాయుడు, రవి, మస్తాన య్య, రాజేంద్ర, ఎంపీడీవో జలజాక్షి, ఎంఈవో వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

మీ మట్టిని మీరే కాపాడుకోండి... !

బుచ్చిరెడ్డిపాళెం,జూన్12(ఆంధ్రజ్యోతి): 'మీమట్టిని మీరే కాపాడుకోండి' అనే నినాదాన్ని ముందుకు తెస్తూ గ్రామ స్థాయిలో డిజిటల్ సాయిల్‌మ్యాప్స్ ఎలా తయారు చేసుకోవచ్చేననే అంశంపై రైతులకు కేవీకే కోఆర్డినేటర్ లలితాశివజ్యోతి వివరించారు. కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రేబాల, వవ్వేరు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో కోవూరు సహాయ సంచాల కులు గుమ్మడి అనిత, భారత పరిశోధన స్థానంలో ప్రధాన వైజ్ఞానికుడిగా పనిచేస్తున్న డాక్టర్ డీవీకే. నాగేశ్వరరావు వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వ్యవసాయంలో చేపట్టాల్సిన మెలకువలును గురించి చర్చించారు. ఈ కార్యక్రమాలలో కేవీకే సమన్వయ కర్త కిరణ్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, రైతులు శివరామకృష్ణారెడ్డి, ఎంపీపీ ఎం. శ్రీనివాసులు, సర్పంచు భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

ఏపీపీ మాల్యాద్రికి ఘన సన్మానం

కోవూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పదోన్నతిపై నెల్లూరుకి బదిలీ అయిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) మాల్యాద్రిని గురువారం స్థానిక మేజి స్ట్రేట్ కోర్టులో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి శివ నమ్రత మాట్లాడుతూ ఏపీపీ మాల్యాద్రి బాధితుల పక్షాన సమర్థంగా కేసుల్ని నడిపించారని చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ మాల్యాద్రి శక్తివంచనలే కుండా కోర్టులో వాదించారని పలువురు న్యాయ వాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్య దర్శులు పీ. సునీల్‌కుమార్, సీహెచ్.చం ద్రమోహన్, సీనియర్ న్యాయవా దులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, జీ.శ్యామాచార్యులు, జక్కా శేషమ్మ, సీహెచ్ తిరుమలేష్ తదితరులు మాట్లాడారు.



ఏపీపీ మాల్యాద్రిని సన్మానిస్తున్న న్యాయవాదులు

మానాన్న బంగారంలా బయటకు వస్తాడు : కాకాణి పూజిత

మనుబోలు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మా నాన్న బంగారంలా బయటకు వస్తాడని మాజీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె కాకాణి పూజిత అన్నారు. ఆమె గురువారం మనుబోలులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడవద్దన్నారు. అనంతరం కేఆర్‌పురంలోని బాబా గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు దువ్వూరు రాజేశ్వరి, సర్పంచు కంచి పద్మమ్మ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

రాపూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని షాదీ మంజిల్‌లో పెళ్ళకూరు చాగణం లలితమ్మ భాస్కర్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ వారి కంటి ఆసుపత్రి నుంచి వచ్చిన వైద్య బృందం డాక్టర్లు మానస, తనూజ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మేనేజింగ్ ట్రస్ట్ చాగణం గౌరీశంకర్, సిఈవో సీతారామనాయుడు, ట్రస్ట్ ఏవో గల్లా కృష్ణ, అరవింద్ నేత్రాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మలో పూత నియంత్రణ పద్ధతులపై రైతులకు అవగాహన

పొదలకూరు, జూన్ 12 (ఆంధ్ర జ్యోతి): మండలంలో అమ్మవారిపాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం, వెంకటగిరి శాస్త్రవేత్త డాక్టర్ డి తిరుపాల్ వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. నిమ్మలో వేసవిలో అధిక దిగుబడి రావడానికి పూత నియంత్రణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. పొదలకూరు ఉద్యాన అధికారి ఈ ఆనంద్ ఉద్యాన శాఖ వివిధ పథకాల గురించి రైతులకు వివరించారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్త, ఉద్యాన అధికారులు రైతుల నిమ్మతోటలను సందర్శించి తెగుళ్ల నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారిపాలెం వీఏఏ కె అజయ్‌కుమార్, వీఆర్ఓ పి శారద, పొదలకూరు ఎంపీటీసీ కె వెంకట సుబ్బయ్య, టీడీపీ నాయకులు ఏ గిరినాయుడు, అమ్మవారిపాలెం, నావూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ తిరుపాల్

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్య శాఖ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు

వెంకటాచలం, జూన్ 12: మలేరియా నివారణ మాసోత్సవంలో భాగంగా గురువారం వెంకటాచలంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కసుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ప్రవళిక మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, వైద్యసిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని రైతు మృతి

వెంకటాచలం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిపర్తిపాలెం సమీపంలో గురువారం సాయంత్రం కంకర మిక్సింగ్ టిప్పర్ ఢీకొని ఒక రైతు మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాటిపర్తిపాలెం గ్రామానికి చెందిన గుమ్మా వెంకటరమణయ్య (48) వ్యవసాయంతో పాటు గేదెలు మేపుకుంటూ ఉంటాడు. గ్రామ సమీపంలోని పొలాల్లోని గేదెలను ఇంటికి తోలుకొని వచ్చేందుకు మోటారుబైక్‌పై వెళ్లాడు. అయితే గోశాల వైపు నుంచి కృష్ణపట్నం పోర్టు రోడ్డుపై వస్తున్న కంకర మిక్సింగ్ టిప్పర్ మలుపు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో టిప్పర్ వెనుక చక్రాల కింద వెంకటరమణయ్య పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన గుమ్మా వెంకటరమణయ్య

'గండికోట'కు ప్రశంస



ఎంపీడీవో నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న గండికోట సుధీర్‌కుమార్

బుచ్చిరెడ్డిపాళెం,జూన్12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గండికోట సుధీర్ కుమార్ గురువారం ఎంపీడీవో శ్రీహరి చేతుల మీదుగా పర్యావరణ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్లాస్టిక్‌పై పోరు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, అడవుల పరిరక్షణ, మొక్కల పెంపకం, గ్రీన్ హైడ్రోజన్‌పై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారిని చైతన్యవంతులను చేస్తున్నారాయన. ఇందుకుగాను గుజరాత్‌లోని పీపీ సవాని విశ్వవిద్యాలయం వారు పర్యావరణ ప్రశంసాపత్రాలను అందచేశారు. గండికోటకు ఆన్‌లైన్‌ద్వారా అందజేసిన ప్రశంసాపత్రాన్ని తనచేతులమీదుగా అందజేసినట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నారాయణరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొదలకూరు వ్యవసాయాధికారిగా ప్రతాప్

పొదలకూరు, (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయ అధికారిగా వి ప్రతాప్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వ్యవసాయాధికారిగా పనిచేసిన వాసు బదిలీపై వింజమూరుకు వెళ్లారు. ఆయన స్థానంలో కలువాయి మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న ప్రతాప్ పొదలకూరువ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపట్టారు.



పూడికను బయటకు వేస్తున్న ఎక్స్‌కవేటర్

పూడికతీతకు యంత్రాలు

కావలిలో ప్రధానమైన వరవ కాలువతోపాటు ఇతర డ్రైనేజీ కాలువల్లో గురువారం యంత్రాలతో పూడికతీత చేపట్టారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని అధిక వర్షాలకు పట్టణంలో ఇళ్లు ముంపు గురికాకుండా మురుగునీటితో పాటు వర్షపునీరు పోయేలా పట్టణంలోని డ్రైనేజీ కాలువల్లో పూడికతీతను మున్సిపల్ అధికారులు చేపట్టారు. ఇందు కోసం రూ 20. లక్షలు కేటాయించి, ఆమేరకు టెండర్లు పిలిచారు. ఆ నిధులతో పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాలువల్లో యంత్రాలతో పూడికతీత చేస్తున్నారు. అయితే వరవ కాలువ గట్టు రెండు పక్కల ఆక్రమణలకు గురికావటంతో దానిలో ఎక్స్‌కవేటర్‌తో పూడిక తీసేందుకు వీలు లేకపోవటం, తీసిన పూడికను బయట వేసేందుకు అనువుగా లేక దాని అంచునే వేస్తున్నం దున అది కారి మళ్లీ కాలువలో పడుతోంది. దీంతో అధికారులు వరవ కాలువలో పూడికతీతను పూర్తిగా తీసేం దుకు యంత్రాలను ఉపయోగించి తద్వారా తీస్తున్నారు. క్రేన్ సహాయంతో ట్రాక్టర్ డోజర్‌ను కాలువలోకి దించి అందులో ఉన్న పూడికను ఆ డోజర్ ఒక చోటకు చేర్చితే దాన్ని ఎక్స్‌కవేటర్‌తో బయటకు వేసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.



వరవకాలువలో పూడికను ఒక చోటకు తోస్తున్న ట్రాక్టర్ డోజర్

- కావలి, ఆంధ్రజ్యోతి

వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

● జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్

దుత్తలూరు (ఉదయగిరి), (ఆంధ్రజ్యోతి): ఆలయ ధర్మకర్తలు, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో వెంగమాంబ పేరంటాలమ్మ బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని తిరుపతి జోన్ దేవదాయ, ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ సూచించారు. ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న దృష్ట్యా గురువారం అధికారులతో కలిసి పరిశీలన చేశారు. తొలుత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేప ట్టారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి కార్యనిర్వాహణాధికారి వెట్టిగుంట ఉషశ్రీ నుంచి వివరాలు సేకరించారు. ఈసందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు భోజనం, తాగునీ రు సౌకర్యం కల్పించాల న్నారు. కార్యక్ర మంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెంగమాంబకు వెండి కిరీటాలు, పట్టువస్త్రాల బహుకరణ

వెంగమాంబ పేరంటాలు, గురవయ్య నాయుడు దంపతుల ఉత్సవ విగ్రహాలకు బీజేపీ మండల అధ్యక్షుడు లెక్కల వెంగళరెడ్డి, లక్ష్మీ దంపతులు గురువారం వెండి కిరీటాలు, పలు వస్తువులను బహుకరించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెంగమాంబ దంపతులకు అలంకరించారు. అలాగే నర్ర వాడలో జనార్థనస్వామి ఆలయ చైర్మన్ మాదాల బాబురావు వెంగమాంబ దంపతులకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆయా వస్తువులను దాతలు ఆలయ కార్యనిర్వాహణాధికారి వెట్టిగుంట ఉషశ్రీకు అందజేశారు.



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్‌అజాద్



ఈవోకు వెండి కిరీటాలు అందజేస్తున్న వెంగళరెడ్డి కుటుంబ సభ్యులు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

● విద్యార్థి జేఏసీ నాయకులు

నెల్లూరు(విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని విద్యార్థి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో గురువారం విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘాల జేఏసీ నేతల రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దోపిడీకి పాల్పడుతున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ పూర్తిగా విఫల మైందన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలకు గుర్తింపు లేదని, టెక్నో, ఈటెక్నో, ఒలంపియాడ్ వంటి పేర్లతో లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, ఇతర విద్యా సామగ్రిని వేల రూపాయలకు విక్రయిస్తున్నారన్నారు. జూనియర్ కళాశాలల్లో ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు తరగతులు నిర్వహి స్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకో వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించకుంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మస్తాన్ షరీఫ్, పవన్ కిషోర్, విక్రమ్, పీడీఎస్‌యూ నాయకుడు షారూఖ్, ఏఐఎస్‌బీ నాయకుడు చైతన్య, ఎస్ఎస్ఎఫ్ నాయకుడు కరిముల్లా, ఏపీ విద్యార్థి జేఏసీ నాయకుడు ఆదిత్యసాయి, పీఏఏపీ నాయకుడు నరహరి, ఏఐడీఎస్ఓ నాయకుడు త్రినాథ్, ఏఐవైఎఫ్ నాయకుడు మున్నా, ఏఐఎస్ఎఫ్ నాయకుడు శివం వర్మ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి పంపిణీపై ఆకస్మిక తనిఖీలు : ఎస్ఈ

సంగం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సాగునీరు వృథా కాకుండా పంపిణీపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ ఎస్ఈ దేశ్ నాయక్ పేర్కొ న్నారు. గురువారం సాయంత్రం ఆయన సంగం బ్యారేజీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం పరిశీ లించారు. బ్యారేజీ నుండి వివిధ కాలువ లకు పంపిణీ చేస్తున్న నీటి వివరాలను స్థానిక ఏఈ వినయ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. 2023 ఏడాదికి సంబంధించిన ఔట్ సోర్సింగ్ సిబ్బంది (లస్కర్లు)కు త్వరలో జీతాలు చెల్లిస్తామని, ఇటీవల జరిగిన సాగునీటి సలహా మండలి స మావేశంలో ఔట్ సోర్సింగ్ (లస్కర్లు) సిబ్బందిని నియమించేందుకు తీ ర్మానం చేశామని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఆయన వెంట బ్యారేజి ఏఈ ప్రసాదు, సిబ్బంది ఉన్నారు.



సంగం బ్యారేజి వద్ద నీటిమట్టం పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ దేశ్ నాయక్

మామిడీలా!

- పంటపై ప్రతికూల వాతావరణ ప్రభావం
- ఒక్కసారిగా 'బంగినపల్లి' కోతకు
- గతవారం కురిసిన వర్షానికి కాయలో పురుగు
- ధర లేక చెట్లకే కాయలను వదిలేస్తున్న రైతులు

ఉలవపాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : 'పూత, పిందె, చీడపీడల దశల నుంచి తట్టుకొని నిలబడ్డాము. ఆశించిన రేట్లు రాకపోతాయా! కొంతమేరకైనా లాభాలు పొందకపోతామా!?' అని గంపెడాశలతో ఎదురు చూస్తున్న మామిడి రైతులను ప్రతికూల వాతావరణం నిరాశపరిచింది. జూన్ మొదటి వారంలో కురిసిన వర్షం 'బంగినపల్లి' ధరను ఒక్కసారిగా తిరోగమనంలోకి నెట్టేసింది. ఉలవపాడుతో పాటు చుట్టుపక్కల మండలాల్లో మామిడి కాపు ఆశించినంత లేకపోయినా కుదిరిన పంటలోనే జూన్‌లో రేట్లు పెరగకపోతాయా అన్నట్లు రైతు ఎదురు చూశాడు. కాపు దండిగా పడిన మరికొందరు రైతులు రూ.లక్షల్లో ఆదాయం చూడబోతున్నామనే అంచనాలతో వారి ముఖంలో ఆనందం వెల్లువిరిసింది. బయట వ్యాపారులు వచ్చే సమయం కావడంతో బంగినపల్లి రేట్లు పెరగ వచ్చని చెట్ల కాపును జాగ్రత్తగా కాపాడుకుంటు వచ్చారు. అయితే జూన్ మొదటి వారంలో ఈదుర గాలులతో కురిసిన వర్షం సాగుదారుల ఆశలపై నీళ్లు చల్లాయి.. రెండుమూడు రోజులు వర్షాలు కురవడం మరుసటి రోజు నుంచే సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో అప్పటికే పక్వానికి వచ్చిన మామిడి ఉక్కపోతకు గురై ఒక్కసారిగా పంట చేతికొచ్చింది. బయట వ్యాపారుల జాడలేకపోవడంతో స్థానికంగా ఉన్న జాతీయ రాహదారిపై పండ్లు దుకాణాల్లో, ఉలవపాడు పండు మామిడి మార్కెట్ వద్ద ట్రేలలో పెట్టి రూ.250 చొప్పున అమ్ముకునే పరిస్థితి వచ్చింది. రూ. లక్షల ఆదాయం లేకపోయినా పెట్టుబడి వస్తే చాలనుకునే స్థాయికి ప్రకృతి మామిడి రైతును వెంటాడింది. మళ్లీ వాతావరణంలో మార్పులు వస్తున్నాయి ఉన్నంత వరకు అమ్ముకుని ఈ నెలాఖరులోపు బయటపడాలనే ఆలోచనలో మామిడి రైతులు ఉన్నారు. వాతావరణం అనుకూలంగా ఉంటే జూలై నెలలో కూడా మామిడి వ్యాపారం కొనసాగేది.



లోకల్ మార్కెట్‌కు తరలించెందుకు రాశిగా పోసిన బంగినపల్లి మామిడి



ధర లేక చెట్టుపైనే పండిపోతున్న బెంగళూరు మామిడి

● వర్షానికి ఆశించిన పురుగు

కాయ పాకానికి వచ్చి చెట్లపై ఊరిస్తున్న సమయంలో కురిసిన వర్షానికి, కాచిన ఎండకు మామిడికి పండు ఈగ బెడద ఏర్పడింది. పైకి కాయ నాణ్యంగా ఉన్నా పండుగా మారగానే లోపల తెల్లని పురుగులు కనిపిస్తున్నాయి. దీంతో ఉలవపాడు పరిసర ప్రాంతంలోని ఆత్మకూరు, మన్నేటికోట, రాజుపాలెం, సుబ్బరాయుడి సత్రం, బద్దపూడి, గుడ్లూరు మండల ప్రాంతంలోని తోటల్లో మామిడిలో పురుగులు ఏర్పడ్డాయి.

● 'బెంగళూరు' రేటు అధ్వానం

చిత్తూరు, చెన్నై, ముంబాయి జ్యూస్ ఫ్యాక్టరీలకు ఈపాటికి బెంగళూరు మామిడి జోరుగా ఎగుమతులు చేస్తుండేవాళ్లు. అలాంటిది టన్ను రూ. 4వేలకు ఇస్తే ఇచ్చినట్లు లేదంటే అవసరం లేదని జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం కరాఖండిగా చెబుతున్నారని స్థానిక బ్రోకర్లు చెప్పారు. దీంతో ఎగుమతులు లేకపోవడంతో బెంగళూరు మామిడి చెట్లకే పరిమితమై పండి రాలిపోతున్నాయి.

● పడిపోయిన రేట్లు

వర్షాలకు బంగినపల్లిలో పురుగులు ఏర్పడ్డాయని బయట బేరగాళ్లకు ఉప్పందడంతో చెన్నై, హైదరాబాద్ నుంచి ఎప్పుడూ వచ్చే బడా వ్యాపారులు ఉలవపాడు మామిడి వైపు పెద్దగా మొగ్గు చూపలేదు. హైదరాబాద్, చిత్తూరు మామిడి ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి ఆ ప్రాంతం మామిడి ఉత్పత్తి తగ్గేవరకు బడా వ్యాపారులు ఉలవపాడు పరిసర ప్రాంతం మామిడి వైపు కన్నెత్తి చూడరని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం టన్ను బంగినపల్లి మామిడి రూ. 30వేలకు లోకల్‌గా అమ్ముతున్నారు. ఈపాటికి బంగినపల్లి మామిడి టన్ను సుమారు రూ.65వేలు పలికేది. బాపట్ల, తెనాలి, గుంటూరు, హైదరాబాద్, చెన్నై నుంచి వ్యాపారులు ఉలవపాడులోనే మకాం వేసేవాళ్లు. అలాంటిది ఇటువైపు కన్నెత్తి చూడక కొంతమంది రైతులు చెట్లనే కాయలు వదిలేశారు.

భక్తిశ్రద్ధలతో

రంగడి వసంతోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో వసంతోత్సవాలు భక్తి శ్రద్ధల తో జరుగుతు న్నాయి. గురువారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత రంగ నాథస్వామికి నవ కలశ స్నపన తిరుమంజనం కన్నుల పండువగా జరిగింది. అనంతరం విశేష పుష్పా లంకారం, అస్థానం, దివ్యప్రబంధ గోష్ఠి, శాత్తుమురై జరి గాయి. ఈవో ఆళ్ల శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

వైసీపీ నేతపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

కావలి రూరల్, జూన్12(ఆంధ్రజ్యోతి): మం డలంలోని చెన్నాయపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ సన్ని బోయిన ప్రసాద్ యాదవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ రాజేశ్వ రరావు గురువారం తెలిపారు. సీఐ కథనం మేర కు, గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయ ఉత్సవాల నిర్వ హణకు ఆలయ కమిటీ సభ్యులను, గ్రామ పెద్ద లను పిలవాలని ఈ నెల 8న గ్రామ ముదాం సుబ్రహ్మణ్యంకు ఆలయ పెద్ద చీకుర్తి బాలకో టయ్య తెలిపాడు. దీంతో గ్రామంలో అందరినీ పిలుస్తూ అదే క్రమంలో ప్రసాద్ యాదవ్ ఇంటికి కూడా వెళ్లాడు సుబ్రహ్మణ్యం. 'ప్రసాద్ మామా... నిన్ను కూడా మీటింగ్‌కు రమ్మన్నారు' అని చెప్ప టంతో ప్రసాద్ యాదవ్ "నీకు మామ ఎవర్రా' అంటూ సుబ్రహ్మణ్యంను కులం పేరుతో దూషి స్తూ కాళ్లు,చేతులతో కొట్టాడు. దీంతో బాధితుడు ఈనెల 10న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచా రించిన డీఎస్పీ శ్రీధర్ ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. కాగా ప్రసాద్ యాదవ్ పరారీలో ఉన్నట్లు తెలిసింది.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలిక కుటుంబ సభ్యులు

హమ్మయ్య.. అద్దె మిగిలింది!

- రైతులకు నేరుగా సబ్సిడీపై యంత్ర పరికరాలు
- హామీ నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- జిల్లాలో రూ.1.8 కోట్ల విలువైన పరికరాల అందజేత

నెల్లూరు (వ్యవసాయం), జూన్ 12 (ఆంధ్ర జ్యోతి) : అన్న దాతల ఆశలు నెరవేరాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యక్తిగతంగా యంత్ర పరికరా లు అందజేసేం దుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధ మవుతోంది. గత వైసీపీ హయాంలో వ్యక్తిగతంగా యంత్ర పరికరాలు అందక పోవడంతో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ పనుల కోసం అద్దె యంత్రాలపైనే ఆధారపడాల్సి వచ్చింది. కస్టం హైరింగ్ సెంటర్ల (సీహెచ్‌సీ) పేరుతో గ్రూపులకు యంత్ర పరికాలను అందించినా క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. రూ.లక్షల్లో సబ్సిడీపై అప్పటి ప్రభుత్వం అందించిన యంత్రాలు, ఇతర పరికరాలన్నీ అధికార పార్టీ నేతల చేతుల్లోకి వెళ్లాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. గ్రూపుల పేరుతో తీసుకున్న పరికరాలు వైసీపీకి చెందిన వారు వ్యక్తిగత పరికరాలుగా మారాయన్నది బహిరంగ సత్యం. దీంతో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ పనులకు అద్దె యంత్రాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందించింది.



రైతుకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్న డీఏఓ సత్యవాణి (ఫైల్)

మరో నెలలో బడ్జెట్ కేటాయింపులు

2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రూ.1.8 కోట్ల విలువైన యంత్ర పరికరాలను అర్హులైన రైతులకు అందించడం జరిగింది. మరో నెలలో యంత్ర సేవా పథకానికి సంబంధించి తిరిగి బడ్జెట్ కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అప్పుడు పూర్తి వివరాలు వెల్లడిస్తాం. పొలానికి సంబంధించిన పత్రాలను సిద్ధం చేసుకోండి.

- పి.సత్యవాణి, జిల్లా వ్యవసాయాధికారి

● 1.8 కోట్ల పరికరాలు..

జిల్లాలో 2024-25 బడ్జెట్ కింద దాదాపు రూ.1.8 కోట్ల విలువైన యంత్ర పరికరాలను కూటమి ప్రభుత్వం రైతులకు అందించింది. దాదాపుగా 1452 వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అందులో ముఖ్యంగా 569 కల్టివేటర్లు, 482 పవర్ స్ప్రేయర్లు, 151 రోటోవేటర్లు, 62 బ్రష్ కట్టర్లు, 73 డిస్క్ హారోలు ఉన్నాయి. ఇవన్నీ 50శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందించింది. దీంతో వీరంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే ప్లాట్‌ఫాంపై ఒకరి మృతి

నెల్లూరు(క్రైం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో నాల్గవ నెంబరు ప్లాట్‌ఫాంపై గుర్తుతెలియని వ్యక్తి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్ఐ ఎన్ హరిచందన అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. 35-40 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. మృతదేహంపై నలుపు రంగు టీ షర్ట్, బులుగు రంగు జీన్స్ ప్యాంట్ ఉన్నాయి. ఇతర ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

వికసిత భారత్ వైపు దృఢయాత్ర

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వికసిత భారత్ వైపు దృఢ యాత్ర సాగుతోందని, సేవ, సుపరిపాలన, సంక్షేమమే మోదీ పాలన పునాది అని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ప్రధాని మోదీ నాయ కత్వంలో 11 ఏళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాధవ్ మాట్లాడుతూ సంకల్ప్ సే సిద్ధి- 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం అనే అంశంపై దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం జరుగుతోందని చెప్పారు. సామాజిక న్యాయం, ఆర్థిక శక్తీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి అనే మూడు పునాదులై భారతదేశం ఎదుగుతోందన్నారు. స్వనిధి పథకం, ముద్రా రుణాలు, పీఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాలు, ఆర్టికల్ 370 రద్దు, వందేభారత్ రైళ్లు, గతి శక్తి మాస్టర్ ప్లాన్,.. ఇలా ఎన్నో పథకాలు భారతదేశాన్ని వికసిత దేశంగా నిలిపే దశగా తీసుకెళ్తున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజ నేయరెడ్డి, కమల, రఘు నాథ రాజు, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్లూరు శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

15 నిమిషాల్లో రూ.8.9 లక్షలు చోరీ

- కారు అద్దాల పగలగొట్టిన దుండగులు
- ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఘటన

ఆత్మకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఆస్తి అమ్మకానికి సంబంధించి వేలి ముద్ర వేసేందుకు వారంతా రిజిస్ట్రార్ కార్యాలయం లోపలకు వెళ్లారు. పని ముగించుకుని కేవలం 15 నిమిషాల వ్యవధిలో బయటకు వచ్చి కారును పరిశీలించగా అందులో ఉన్న రూ.8.9 లక్షలు మాయమైంది. దీంతో ఆందోళన చెందిన బాధితులు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. గురువారం సాయంత్రం ఆత్మకూరులో జరిగిన ఈ ఘటన పట్టణంలో కలకలం రేపింది. పోలీసుల కథనం మేరకు... ఏఎస్‌పేటకు చెందిన చిలకపాటి శ్రీనివాసులు ఐసీఐసీఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్‌గా నెల్లూరులో పని చేస్తున్నారు. ఏఎస్‌పేటలోని తన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన షరీఫ్, సభా బేగం దంపతులు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో వారు గురువారం సాయంత్రం 4.45 గంటలకు రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆత్మకూరుకు వచ్చారు. సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం వద్ద కారును ఉంచి కార్యాలయం లోపలకు వెళ్లారు. స్థలం అమ్మగా వచ్చిన డబ్బును కారులోనే ఉంచారు. అదునుకోసం వేచి ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలను పగలగొట్టి అందులో ఉన్న రూ.8.9 లక్షలను తీసుకె ళ్లారు. కార్యాలయం లోపల వేలి ముద్ర వేసి 15 నిమిషాలు (5 గంటలకు) బయటకు రాగా కారు అద్దాలు పగిలి ఉండటాన్ని గమనించారు. వెంటనే శ్రీనివాసులు లోపల పరిశీలించగా నగదు కలిగిన బ్యాగు కనిపించ లేదు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ జిలాని ఘటనా స్థలానికి చేరుకుని కారును పరిశీలించి, బాధితుడి నుంచి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



కారు వద్ద విచారిస్తున్న ఎస్ఐ జిలాని

వైద్యుడిని అపార్థం చేసుకున్నాం...

ఉదయగిరి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి ప్రశాంత్ తమ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించలేదని, తాము అపార్థం చేసుకోవడం వల్లే గందరగోళానికి దారితీసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని బాలిక తండ్రి, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గురువారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ప్రశాంత్, శివరాంతో కలిసి విలేఖ రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక వైద్యానికి వచ్చినప్పుడు ఆమెను పరీక్షించే సందర్భంలో చేతులు తగిలాయే తప్ప అసభ్యకరంగా ప్రవర్తించలేదన్నారు. ఈ విషయంలో కొందరు బయట వ్యక్తులు జోక్యం చేసుకోవడంతోనే వివాదానికి దారితీసిందన్నారు. వాస్తవాలు తెలుసుకుని వైద్యుడి తప్పిదంలేదని నిర్ధారించుకున్నాక పోలీస్‌స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు సైతం వెనక్కి తీసుకున్నామన్నారు. జరిగిన తప్పిదానికి వైద్యుడిని క్షమాపణ కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు రియాజ్, ఖాదర్‌బాషా, జబీవుల్లా, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జాతీయ పన్ను సదస్సు



జాతీయపన్ను సదస్సు ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న జిల్లా టాక్స్ బార్ అసోసియేషన్ నాయకులు

నెల్లూరు (సాంస్కృతికం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : జాతీయ పన్ను దినోత్సవ సదస్సును శని, ఆదివారాల్లో నెల్లూరులోని నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా టాక్స్ బార్ అసోసియేషన్ నాయకులు వీఎంవీ సుబ్బారావు, టీ వెంకటేశ్వరరావు, కోట సునీల్‌కుమార్, ఉప్పు వెంకటేష్, ఏవీఎస్ కృష్ణమోహన్ రావు తెలిపారు. అఖిల భారత పన్ను నిపుణుల సమాఖ్య దక్షిణ మండలం, నెల్లూరు జిల్లా సేల్స్ టాక్స్ బార్ అసోసియేషన్ సంయు క్తంగా ఈ వేడుకలు నిర్వహస్తున్నాయని చెప్పారు. గురువారం నెల్లూరులో ని సరస్వతినగర్‌లో ఉన్న ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జాతీయ పన్ను సదస్సు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సదస్సు నెల్లూరులోని హోటల్ డీఆర్ ఉత్త మ్‌లో జరుగుతుందని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత న్యాయవాదులు, పన్ను నిపు ణులు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారులు, వాణిజ్యవేత్తలు హాజరవుతారని తెలి పారు. ప్రధాన అతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఎన్ జయసూర్య, గౌరవ అతిథిగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ జాతీయ అధ్యక్షుడు సమీర్ ఎస్ జానీ, ముఖ్య అతిథులుగా ఏపీ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ కే రవిశంకర్, అప్పిలేట్ అదనపు కమిషనర్ జేవీఎం శర్మ (తిరుపతి), ఆల్ ఇండియా టాక్స్ ఫెడరేషన్ దక్షణ మండలం నుంచి ఎంవీజేఈకే కుమార్ పాల్గొం టారని తెలిపారు. శనివారం ఉదయం నెల్లూరులోని ప్రముఖ దేవాలయాల సందర్శన, మధ్యాహ్నం పన్ను అంశాలపై సదస్సు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు జిల్లాలోని వర్తక వాణిజ్య ప్రముఖులు, టాక్స్ బార్ అసోసియేషన్ సభ్యులు తరలిరావాలని కోరారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	124
స్కిన్ చికెన్	220
స్కిన్‌లెస్	246

కోడిగుడ్ల ధర (100) : 550

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9373
వెండి కిలో ధర	రూ. 107700
వెండి ఒక గ్రాము	రూ.110.70

అసైన్‌మెంట్ భూములకు హద్దుల ఏర్పాటు

దగదర్తి (బిట్రగుంట), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేదప్రజలకు పంపిణీ చేసిన అసైన్‌మెంట్ భూములకు త్వరలో హద్దులు ఏర్పాటు చేస్తామని తహసీల్దారు కృష్ణ అన్నారు. దగదర్తి మండలం వెలుపోడులో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నేత పమిడి రవికుమార్‌చౌదరి మాట్లాడుతూ భూపంపిణీ, పట్టాలు అందచేసి కొన్నేళ్లు అవుతున్నా, హద్దులు చూపకపోవడంతో గ్రామాల్లో నిత్యం గొడవలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జే. శ్రీహరినాయుడు, హనుమంతరావు, చల్లా శ్రీహరి, దాసరి శ్రీనివాసులు, బొట్టామల్లి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఘనంగా అచ్యుతస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు.

కలువాయి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుల్లూరులో శ్రీదేవి, భూదేవి సమేత అచ్యుతస్వామి కల్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం చేశారు.

ఆత్మారాముడి రథోత్సవం

సంగం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారెడ్డిపాళెంలో జరుగుతున్న ఆత్మారామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి రథోత్సవం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా రథాన్ని సుందరంగా అలంకరించి సీతాదేవి, లక్ష్మణ సమేత ఆత్మారాముడిని రథంలోకి చేర్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గుర్తు తెలియని కారు స్వాధీనం

మర్రిపాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాట, సింగణపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న గుర్తుతెలియని ఓ కారును గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విఆర్‌వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారును స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు మర్రిపాడు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. నెల్లూరు నుండి జాగిలాన్ని పిలిపించి చూసినా చుట్టుపక్కల ఎటువంటి ఆధారాలు దొరకలేదన్నారు.

విమాన ప్రమాదంలో మృతులకు ఘన నివాళులు

వింజమూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు స్థానిక కూటమి నేతలు ఘన నివాళులర్పించారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంబరాలు రద్దు చేసుకోవాలని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక ప్రధాన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 8 మండలాల కూటమి నేతలు మృతిచెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్, పోలీస్ హౌసింగ్ సొసైటీ మాజీ మెట్టుకూరి చిరంజీవిరెడ్డి,పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కదిరి రంగారావు, కన్వీనర్లు సీహెచ్ బయన్న, మధుమోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

లింగసముద్రం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంగళాపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ లింగసముద్రం సెక్టార్ సూపర్‌వైజర్ ఏ రాధాదేవి ఆధ్వర్యంలో చిన్నారులకు వారి తల్లులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మకుమారి, సులోచన, బుజ్జమ్మ పాల్గొన్నారు.

18న మున్సిపల్ గదుల వేలం

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో ఖాళీగా ఉన్న గదులను నెలవారీ అద్దెప్రాతిపదికన లీజుకు ఇచ్చేందుకు ఈనెల 18న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కే. అనూష ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహికులు వేలంలో పాల్గొనాలని ఆమె తెలిపారు.

వ్యవసాయాధికారికి సన్మానం

కలిగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న మునుసూరు సురేష్‌బాబు గురువారం ఏఎస్‌పేట బదిలీ అయ్యారు. ఇక్కడ ఏవోగా జహీర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సురేష్ బాబును రైతు సేవాకేంద్రాల సిబ్బంది స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఏవోలు వెంకటేశ్వర్లు, కొండలరావు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొండాపురం, జూన్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాయిపేటకి చెందిన పీ. మహేష్ పార్లపల్లి సచివాలయంలో జేఎల్‌ఎంగా పనిచేస్తూ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై రెండు చేతులు పోగొట్టుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు గురువారం మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఆయన కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే సాయిపేట టీడీపీ యూనిట్ ఇన్‌చార్జ్ వల్లూరు వెంకటేశ్వర్లు తల్లి నాగమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొని, చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు చెరుకూరి వెంకటాద్రి, జాగర్లమూడి రామారావు, ఇర్ల మహేష్, కరేటి మాధవ, గంటా అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కావలిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి,జూన్12(ఆంధ్రజ్యోతి): కావలి నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎ మ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయి న సందర్భంగా గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కూటమి నేతలు భారీ కేక్ కట్‌చేసి సంభరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కూడా కావలి అభివృద్ధి చెందుతూ రెండో పంట సాగు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ వీ. పట్టాభిరామిరెడ్డి, టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి బాబూరావు, మన్నవ రవిచంద్ర, పోట్లూరు శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

● **అల్లూరు** : ఏడాది సుపరిపాలనకు బహుమతిగా తల్లికి వంద నం పథకాన్ని ప్రవేశ పెట్టడం శుభపరిణామమని సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లూరు టీడీపీ కార్యాలయంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, కృష్ణచైతన్య, మేడా కృష్ణారెడ్డి, అరగల రమణయ్య, తోట శ్రీహరి తదిత రులు పాల్గొన్నారు.



అల్లూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులురెడ్డి తదితరులు

● **జలదంకి** : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మండలం టీడీపీ ఆధ్వర్యంలో జలదంకి పార్టీ కార్యాలయంలో గురువారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను మండల టీడీపీ అధ్యక్షుడు పీ.మధుమోహన్‌రెడ్డి కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, రఘు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● **బిట్రగుంట** : కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి అయిన సందర్భంగా బోగోలు మండల టీడీపీ కా ర్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో గురువారం కేక్‌కట్ చేసి సం బరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తె లుగు తమ్ముళ్లు ఎల్.సుధీర్‌బాబు, కే.వెంకారెడ్డి, కే.రఘురామ్‌నాయుడు, ఎం.వెంకటేశ్వర్లు, బీ.ప్ర భాకర్, ఎల్.మాధవరావు, సుబ్బారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

● **కందుకూరు** : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచే సుకున్న సందర్భంగా గురువారం ఉదయం కం దుకూరులో వేడుకలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేకు కట్‌చేసి, పార్టీ ఆఫీసు నుంచి ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కా ర్యకర్తలతో పాటు మహిళలు పెద్దసంఖ్యలో పా ల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దా మా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పిడికిటి వెంక టేశ్వర్లు, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

యోగాంధ్రలో కలిగిరి వాసుల ప్రతిభ



పేరిశెట్టి జితేంద్ర,ఎం బాలరిషికేశ్వర్, కోట అనిల్‌కుమార్‌రెడ్డి

కలిగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయిలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో కలిగిరి వాసులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంపీడీవో ప్రత్యూష గురువారం తెలిపారు. మండలంలోని సిద్దన కొండూరుకి చెందిన ఇంటర్ విద్యార్థి పేరిశెట్టి జితేంద్ర(శ్లోకం విభాగం), 9వతరగతి చదువుతున్న ఎం బాల రిషికేశ్వర్(వ్యాసరచన విభాగం), అనంతపురం గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ కోట అనిల్ కుమార్‌రెడ్డి(షార్ట్ ఫిలిం షూటింగ్ విభాగం)లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానాల్లో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారని పేర్కొన్నారు. ట్రైనీలుగా వ్యవహరించిన ఎం శ్రీకాంత్, పీ. లలిత కుమారిలతోపాటు ప్రతిభ కనపరిచిన వారికి గ్రామస్థులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

కావలి, జూన్12(ఆంధ్రజ్యోతి): ఖైదీలు జైలు నుంచి విడుదలయ్యాక సత్ప్రవర్తనతో సమాజంలో కలిసి పోయి మంచి జీవితాన్ని గడపాలని వెంగళరావు నగర్ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మహేష్ తెలిపారు. కావలి సబ్‌జైలు, వెంగళరావునగర్ పీహెచ్‌సీ డాక్టర్ రామ్‌సెంటర్ సంయుక్తంగా గురువారం సబ్‌జైలులో ఖైదీల పరివర్తన, నేరప్రవృత్తి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ మహేష్ ఖైదీలకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ డీ. మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, లోక్‌అదాలత్ సభ్యుడు మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లో భారీగా బదిలీలు

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఏడీఏ పీ అనసూయతో పాటు నాలుగు మండలాల ఏవోలను బదిలీ చేశారు. ఏడీఏ పి. అనసూయను వెంకటగిరికి బదిలీ చేయగా ఆమె స్థానంలో ఎవరినీ నియమించలేదు. కందుకూరు ఏవోగా ఉన్న వీ. రామును పొన్నలూరుకు బదిలీచేసి ఆయన స్థానంలో దగదర్తిలో ఉన్న ఎస్కే అబ్దుల్ రహీంను నియమించారు. కందుకూరు ఏవోగా నియమితులైన అబ్దుల్ రహీం గురువారం బాధ్యతలు స్వీకరించారు. సీఎస్‌పురంలో ఏవోగా పనిచేస్తున్న జీ. మధును కందుకూరు ఏడీఏ కార్యాలయంలో టెక్నికల్ ఏవోగా నియమించారు. వలేటివారిపాలెం ఏవో ఎం. హేమంత్‌ను బాపట్ల జిల్లా అమర్తలూరు ఏవోగా బదిలీచేసి ఆయన స్థానంలో ఎర్రగొండపాలెంలో ఉన్న కేవీ శేషారెడ్డిని వీవీ పాలెం ఏవోగా నియమించారు. ఉలవపాడు ఏవోగా ఉన్న తిరుమల జ్యోతిని సింగరాయకొండకు బదిలీచేసి ఆమె స్థానంలో ఉలవపాడుకు కొండపిలో ఉన్న డీ విజయ్‌కుమార్‌ను నియమించారు. లింగసముద్రం ఏవో ఏ. లింకన్‌ను పామూరుకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు. ఒంగోలు సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లో ఏవోగా పనిచేస్తున్న వీ. సుమతిని చినపవని వ్యవసాయక్షేత్రం ఏవోగా నియమించారు. కందుకూరు సబ్ డివిజన్‌లో ఒక్క గుడ్లూరు ఏవో మినహా మిగిలిన వారంతా బదిలీలు కాగా లింగసముద్రం ఏవో పోస్టు ఖాళీగా ఉంది.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి : సీపీఎం

కావలిటౌన్, జూన్12(ఆంధ్రజ్యోతి) : జీవో నెంబరు 30ప్రకారం పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబరు 30 ప్రకారం పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న పేదలకు 150గజాల స్థలాన్ని క్రమబద్ధీకరించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో పట్టణంలో ఇచ్చిన సెంటు స్థలం చాలదని, తమ ప్రభుత్వం వస్తే రెండు సెంట్లు స్థలం ఇస్తామన్న టీడీపీ నేతల హామీ అమలుకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వాటిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కృష్ణమోహన్, మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్, గ్యారేజీలో పరిశుభ్రత పాటించాలి



గ్యారేజీని పరిశీలిస్తున్న ఈడీ

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజీలో పరిశుభ్రత పాటించాలని, సిబ్బంది పనితీరు మెరుగుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఈడీ నాగేంద్రప్రసాద్ కోరారు. ఆయన గురువారం కందుకూరు ఆర్టీసీ డిపోను సందర్శించి గ్యారేజీలోని అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. గ్యారేజీలో పరిశుభ్రత కొనసాగించాలని, బస్టాండ్ పరిసరాల్లోను పరిశుభ్రత మెరుగుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనితీరు ఆధారంగా సిబ్బందికి ప్రోత్సాహకాలు ఇస్తామని, ప్రతిఒక్కరూ పనితీరును మెరుగుపరచుకోవాలని కోరారు. బస్సులు, బస్ స్టేషన్‌లలో కొవిడ్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డీఎం ఆర్. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో గురువారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు సంపత్‌కుమార్, పోకూరి కోటయ్య, ఎం. అయ్యప్ప తదితరులు మాట్లాడుతూ చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని పేర్కొన్నారు. చిన్న పిల్లలతో పనిచేయిస్తే వారి తల్లిదండ్రులతోపాటు పనిలో పెట్టుకున్నవారూ శిక్షార్హులేనని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జీ. రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 11కేవీ ఎల్ఐసీ ఫీడర్‌లోని కోవూరు రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకోసం శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏఈ టీవీ నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని బలరామయ్యతోట, సాయినగర్, 60 అడుగుల రోడ్డు, ఐఎస్ రావు నగర్, విజయనగర కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన తెలిపారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

గుడ్లూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నవారిని పట్టుకునేందుకు విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. 12 మంది అధికారులు, 59 మంది సిబ్బంది, 31 బృందాలుగా ఏర్పడి, 2291 సర్వీసులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో డీఈఈలు ఏ. శ్రీనివాసరావు, కే. వెంకటేశ్వర్లు, ఏఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏడాది కూటమి పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం

● **టీడీపీ శ్రేణుల సంబరాలు**



ఆత్మకూరులో: కేక్ కట్ చేస్తున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తదితరులు

ఆత్మకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆత్మకూరు పట్టణంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తోడేటి వెంకటయ్య, సుంకర పెంచలచౌదరి, దావా పెంచలరావు, మాదాల మస్తాన్‌నాయుడు, ఈగ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్య, షేక్ మహబూబ్‌బాషా, శివకోటారెడ్డి పాల్గొన్నారు.

● **సంగం:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేట్ కట్‌చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్, కొరిమెర్ల నీటిసంఘం అధ్యక్షుడు షేక్‌బాబు, టీడీపీ నాయకులు మాఘం గిరి, కంచర్ల నరేష్, జనసేన, బీజేపీనేతలు పాల్గొన్నారు.

● **మర్రిపాడు :** స్థానిక బస్టాండ్ సెంటర్, డీసీ పల్లిలో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కటూరి రమణయ్య, చంద్రబాబు, సురేష్, ఆరికట్ల పుల్లయ్య, రవీంద్రరెడ్డి, పాల్గన్నారు.

గండిపాళెం జలాశయ కాలువల పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న డీఈ చంద్రమౌళి

ఉదయగిరి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గండిపాళెం పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయ కాలువలను గురువారం జలవనరుల శాఖ డీఈ చంద్ర మౌళి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర స్తుతం జలాశయం నుంచి కాలు వలకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు. రాబోయేది వర్షాల సీజన్ కావడంతో కుడి, ఎడమ ప్రధాన కాలువలతోపాటు డిస్ట్రిబ్యూటరీల మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా కాలువలను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే జనరేటర్ పనితీరును సైతం పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ కెప్టెన్‌కు సన్మానం



కెప్టెన్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ, మాజీ సైనికులు

ఉదయగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఆర్మీ కెప్టెన్ దారపనేని దినేష్‌ను గురువారం అడవి పేరంటాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. మండలంలోని సర్వరాబాదు గ్రామానికి చెందిన దినేష్ జమ్ముకాశ్మీర్ ఆర్మీలో కెప్టెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో చురుకైన పాత్ర పోషించారు. పేరంటాలమ్మ బ్రహ్మోత్సవాలకు ఆయన హాజరు కావడంతో ఆలయ కమిటీ, మాజీ సైనికులు సన్మానించారు.

జీవనోపాధుల కల్పనపై అవగాహన

సంగం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా, పొదుపు మహిళల జీవనోపాధుల కల్పన, అభివృద్ధిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు వీవోఏలు, సీసీలకు గురువారం ఏపీఎం రవిశంకర్‌రెడ్డి అవగాహన కల్పించారు. పొదుపు మహిళలు డ్వాక్రా, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజి వంటి పథకాల ద్వారా రుణాలు పొంది జీవనోపాధుల కల్పన, ఉత్పత్తి, మార్కెట్‌తో ఆదాయం పెంపొందించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, వీవోఏలు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

ఏఎస్ పేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీవో ప్రసన్నకుమారి గోడపత్రికను ఆవిష్కరించారు. బాలకార్మిక చట్టాల గురించి వివరించారు.

ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు అవగాహన

సంగం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి: స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ నాయక్ ఆధునిక వ్యవసాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. భూసార పరీక్షలు వాటి ఉపయోగాలు, యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై సురేఖదేవి, ప్రసన్న లక్ష్మి రైతులకు వివరించారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి



సింగారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ షాను

సీతారామపురం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ షాను తల్లిదండ్రులను కోరారు. ఆమె గురువారం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంగన్వాడీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివని, పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు అంగన్వాడీ కార్యకర్త పావని, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

● **చేజర్ల :** ఆత్మకూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

ఏబీసీడబ్ల్యూవోకి ఘన సన్మానం



ఏబీసీడబ్ల్యూవో శ్రీదేవి, సుధాకర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న హెచ్‌డబ్ల్యూవోలు

ఆత్మకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏబీసీడబ్ల్యూవోగా పనిచేస్తూ నెల్లూరుకు బదిలీపై వెళ్తున్న ఎం శ్రీదేవిని గురువారం స్థానిక బీసీ సహాయ సంక్షేమశాఖ కార్యాలయంలో హెచ్‌డబ్ల్యూవోలు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏబీసీడబ్ల్యూవో ఎం శ్రీదేవి మాట్లాడుతూ హాస్టల్ సంక్షేమాధికారులు విద్యార్థుల ఉన్నతికి కృషిచేయాలన్నారు. హెచ్‌డబ్ల్యూవోల సమిష్టి సహకారంతో ప్రతి ఏడాది బీసీ వసతిగృహాల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 34 ఏళ్ల పాటు పలు హాస్టళ్లలో వార్డెన్‌గా, ఏబీసీడబ్ల్యూవోగా అంకితభావంతో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఏబీసీడబ్ల్యూవో ఎం శ్రీదేవి, సుధాకర్‌రెడ్డి దంపతులకు హెచ్‌డబ్ల్యూవోలు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే నూతనంగా ఆత్మకూరు ఏబీసీడబ్ల్యూవోగా బాధ్యతలు చేపట్టిన ఏబీసీ డబ్ల్యూవో అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ ఐ కృష్ణయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏబీసీడబ్ల్యూవో బిజె తేజావతి, హెచ్‌డబ్ల్యూవో అసోసియేషన్ ప్రెసిడెంట్ టి మస్తానయ్య, హెచ్‌డబ్ల్యూవోలు పి మమత, ఎం మల్లేశ్వరి, ఎన్ సునీత, కె రమణయ్య, డి కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అడవి పేరంటాలమ్మ ఉత్సవాలు



పోటీల్లో బండలాగుతున్న ఎద్దులు

ఉదయగిరి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గన్నేపల్లి పంచాయతీలో అడవి పేరంటాలమ్మ ఉత్సవాలు గురువారం బండ్ల పొంగళ్ల కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలను భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహిళా భక్తులు పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద అమ్మవారి చీరలను వేలంపాట నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

అడవిపేరంటాలమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో రెండు జతల ఎడ్లు పాల్గొనగా కడప జిల్లా బద్వేల్ మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన వినుకొండ రసూల్ ఎడ్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. అదే జిల్లాకు చెందిన రొక్కువారిపల్లి గ్రామానికి చెందిన ఓబులరెడ్డి ఎడ్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు ఆలయ కమిటీ నగదు బహుమతులు అందజేశారు. ఎస్‌ఐలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

ఆత్మకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని నిత్యాన్నదాత, సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి సూచించారు. ఆత్మకూరు పట్టణంలోని కాశీనాయన పాఠశాల యాజమాన్యానికి రూ. 1,00,000 నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం కాశీనాయన పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ కంచి పరమేశ్వరరెడ్డి అందజేసిన విరాళంతో పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

ఉదయగిరి తహసీల్దారుగా రాంమోహన్

ఉదయగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దారుగా లోకన రాంమోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దారు సుభద్ర సైదాపురం తహసీల్దారుగా బదిలీ కాగా, కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న రాంమోహన్‌ను అడహక్ తహసీల్దారుగా ఇక్కడ నియమించడంతో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. కాగా, టీడీపీ, బీజేపీ మండల కమిటీల నాయకులు తహసీల్దారును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కాగా, మండల తహసీల్దారుగా పనిచేస్తూ సైదాపురం తహసీల్దారుగా బదిలీపై వెళ్లిన సుభద్రను స్థానిక కార్యాలయంలో గురువారం సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీ షాజియా, వీఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బడికి వచ్చాం



వేసవి సెలవులు ముగిశాయి. ఆటలు వదిలిపెట్టి.. పిల్లలు గురువారం బడిబాట పట్టారు. పాడ్యమి సెంటిమెంటుతో కొందరు.. వెంటనే రెండో శనివారం, ఆదివారం సెలవులు ఉండటంతో మరికొందరు ఆగిపోయారు. దీంతో తొలి రోజు 20 శాతం మాత్రమే హాజరు ఉంది. సోమవారం నుంచి పూర్తి స్థాయిలో బడికి రానున్నారు.

- వివరాలు 6లో -

విజయోత్సవ ర్యాలీ

అరాచక పాలన అంతమై.. సుపరిపాలన మొదలై.. ఏడాది అయిందంటూ గూడూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పలు అభివృద్ధిప నులకు శంకుస్థాపన చేసి టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. ర్యాలీ పొడవునా పసుపు జెండాలు రెపరెపలాడాయి. ఇక, జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతలు కేకుల్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. శ్రీకాళహస్తి, తిరుమల తదితర ఆలయాల వద్ద టెంకాయలు కొట్టారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడే సీఎం చంద్రబాబుకు భగవంతుడి ఆశీర్వాదాలు అందాలని మొక్కుకున్నారు. ఇంకొన్ని చోట్ల మొక్కలు నాటారు.

- గూడూరు, ఆంధ్రజ్యోతి

ఆస్పత్రి రోడ్డులో సాగుతున్న ర్యాలీ

టెన్త్ సప్లిమెంటరీ ఫలితాల్లో 20వ స్థానం

- బాలికలదే పైచేయి

తిరుపతి(విద్య), జూన్ 12(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి సప్లిమెంటరీ ఫలితాల్లో జిల్లా 20వ స్థానంలో నిలిచింది. 70.95 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా నుంచి మొత్తం 5,442 మంది విద్యార్థులు హాజరుకాగా 3,861 మంది ఉత్తీర్ణులయ్యారు. 1,581 మంది ఫెయిల్ అయ్యారు. కాగా, సప్లిమెంటరీ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 3,388 మంది పరీక్షలు రాయగా 2,340 మంది ఉత్తీర్ణులై 74.05 ఉత్తీర్ణతా శాతాన్ని నమోదు చేశారు. 2,054 మంది బాలురు హాజరుకాగా 1,521 మంది ఉత్తీర్ణులై 69.07 ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసి బాలికలకంటే వెనుకబడ్డారు.

తిరుమల, ఆంధ్రజ్యోతి

హిందువులకు ఆరాధ్యదైవం కొలువుండే తిరుమలను కూడా ఐదేళ్లు భ్రష్టు పట్టించారు. భక్తి క్షేత్రాన్ని రాజకీయ ప్రయోజనాలకు అడ్డంగా వాడేశారు. గుంపులతో దర్శనాలకు వచ్చి సామాన్య భక్తులకు క్యూలైన్లలో చుక్కలు చూపించారు. దర్శనాలు.. కాటేజీలు.. అన్నింటా బ్లాకువీరులు పెరిగిపోయారు. బోర్డు సభ్యులే దుకాణాలు తెరిచారనే విమర్శలు ఎదుర్కొన్నారు. రాజకీయ ప్రసంగాలకు ఆలయ పరిసరాలను వేదికగా మలచుకున్నారు. చివరికి భక్తులకు ఇష్టమైన లడ్డూనే కల్తీ నెయ్యితో చేసి మచ్చ తెచ్చారు. ఆర్గానిక్ పేరుతో అన్నప్రసాదాలను రుచి కోల్పోయేలా చేశారు. తిరుపతి అభివృద్ధి అంటూ నమ్మబలికి కమీషన్ల కోసం వందల కోట్ల టీటీడీ నిధులను అనవసర నిర్మాణాలకు మళ్లించారు. ఐదుళ్లూ, ప్రజలలాగే మౌనంగా ఉన్న స్వామి.. ఆ తర్వాత లెక్కతేల్చేశారు. తనకే ఎగనామం పెట్టిన దొంగభక్తులను రెండు నామాల సంఖ్యకే పరిమితం చేశారు. 2024 జూన్ 12న అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఈ పెనుసవాళ్లను స్వీకరించింది. తిరుమల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. భక్తులకూ భగవంతుడికీ నడుమ దూరం తగ్గించింది. ఏడాది కాలంలో తిరుమలలో జరిగిన మార్పుల సమాహారం ఇది...

భక్తులకూ భగవంతుడికీ నడుమ తగ్గిన దూరం






కీలక నిర్ణయాలు..

కూటమి ప్రభుత్వంలో గతేడాది నవంబరు 6న బీఆర్ నాయుడు సారథ్యంలో టీటీడీ కొత్త ధర్మకర్తల మండలి ఏర్పాటయ్యాక అనేక మార్పులు జరిగాయి.

- తిరుమల కొండపై రాజకీయ ప్రసంగాలకు బ్రేక్ పడింది. ఉల్లంఘిస్తే కేసులు పెట్టేలా తీర్మానం చేశారు.
- జగన్ జమానాలో నిబంధనలతో నిమిత్తం లేకుండా యథేచ్ఛగా నిర్మాణాలు సాగించిన శారద మఠం లీజును రద్దు చేశారు.
- అన్యమత ఉద్యోగులను తిరుమల నుంచి పంపేలా నిర్ణయం తీసుకున్నారు.
- గత ప్రభుత్వంలో టూరిజం కోటా పేరుతో దర్శనాల వ్యాపారం సాగుతోందని గుర్తించి, దానిని రద్దు చేశారు.
- తిరుపతి, తిరుమల స్థానికులకు దర్శనం విధానాన్ని తిరిగి అమలుచేస్తున్నారు.
- టీటీడీ సేవలపై భక్తుల అభిప్రాయ సేకరణ కోసం 'ఫీడ్‌బ్యాక్ సిస్టమ్'ను తీసుకువచ్చారు.
- తిరుమలలోని అతిథిగృహాలకు దాతల సొంత పేర్లను తొలగించి, ఆధ్యాత్మిక, దేవుళ్ల పేర్లు మాత్రమే ఉండేలా నిర్ణయం తీసుకున్నారు.
- ప్రతి రాష్ట్ర రాజధానిలోనూ శ్రీవారి ఆలయం నిర్మించాలని తీర్మానించారు.
- అలిపిరిలో ప్రయివేటు నిర్మాణాలు ఉండరాదంటూ ఆ భూములకు ప్రత్యామ్నాయ స్థలాను కేటాయించేలా టీటీడీ నిర్ణయం తీసుకుంది.

లడ్డూకి రుచి వచ్చిందోచ్!



తిరుమల లడ్డూకి పూర్వపు రుచీ, శుచీ మళ్లీ వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు తిరుమల లడ్డూ మీద దృష్టి పెట్టారు. జగన్ జమానాలో టీటీడీని ఏలిన ఆయన అనుంగులు, శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూని కూడా భ్రష్టు పట్టించేశారు. రూపమూ రుచీ కూడా పోయాయి. గిల్లుడుకు గురై లడ్డూ సైజు తగ్గిపోయేది. తిరుమల లడ్డూకి దశాబ్దాలుగా వారసత్వంగా వస్తున్న పరిమళం కూడా మాయమైపోయింది. అసలు ఇది తిరుపతి లడ్డేనా అనే అనుమానం కలిగేలా మారిపోయింది. అందుకు కారణం లడ్డూ తయారీకి వాడుతున్నది కల్తీ నెయ్యి కావడం అని తేలింది. అసలు అది నెయ్యే కాదనీ, జంతుకొవ్వు అవశేషాలున్నాయని తేలడంతో సకల భక్త ప్రపంచాన్నీ ఆందోళనకు గురైంది. కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. సుప్రీంకోర్టు జోక్యంతో సీబీఐ ప్రత్యేక దర్యాప్తు బృందం రంగంలోకి దిగింది. కల్తీ నెయ్యిని సరఫరా చేసిన కొన్ని సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. కొందరిని అరెస్ట్ చేయడంతో పాటు మరికొందరిని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలోస్వచ్ఛమైన నెయ్యితోనే లడ్డూలను తయారు చేయడం తిరిగి మొదలుపెట్టారు. దీంతో ఒకప్పటి వాసన తిరిగి వచ్చింది. గతంలో పోలిస్తే ప్రస్తుతం లడ్డూల రుచి చాలా బాగుందని వీఐపీల నుంచి సాధారణ భక్తుల వరకు ప్రసంశలు కురిపిస్తున్నారు. అలాగే నెయ్యిని పూర్తిస్థాయిలో పరీక్షించేలా తిరుమల ల్యాబ్‌లో 'గ్యాస్ క్రోమోటోగ్రాఫీ(జీసీ), హైపెర్ఫామెన్స్ లిక్విడ్ క్రోమోటోగ్రాఫీ' అనే రెండు అత్యధునిక పరికరాలను అమర్చారు.



గతంలో తిరుపతి లడ్డూ ఉన్న చోట నెయ్యితో కూడిన సువాసన గుభాళించేది. అది పోయింది. రెండుమూడు రోజులకే పాడయ్యేవి. ఇప్పుడు లడ్డూకి తిరిగి పాత రుచి, వాసన వచ్చాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉంటున్నాయి. లడ్డూ పట్టుకుంటే నెయ్యి చేతికి అంటుతోంది.

- మురళీకృష్ణ, గుంటూరు



దర్శనం ఉంటేనే వసతి

తిరుమలలో ప్రశాంతంగా ఒకరోజు గడపాలంటే గతంలో కుదిరేది కాదు. వైసీపీ పాలనలో రెకమండేషన్ ఉంటేనే వసతి దొరికేది. బ్లాక్ వ్యాపారం విచ్చలవిడిగా సాగేది. మఠాలు కూడా లాడ్జీల్లా మారిపోయి డబ్బు చేసుకునేవి. ఈ ఏడాదిలో వసతి పొందే పద్ధతుల్లో అనేక మార్పులు జరిగాయి. నకిలీ ఆధార్‌లతో గదులను బ్లాక్‌లో అమ్ముతున్న మఠాలను గుర్తించి కేసులు పెట్టారు. దర్శనం టికెట్ లేదా టోకెన్ ఉన్నవారికే ఇప్పుడు తిరుమలలో వసతి దొరుకుతోంది. గది తీసుకున్న వారే ఖాళీచేయాలనే నిబంధన పెట్టారు. ముఖగుర్తింపును ప్రవేశపెట్టడంతో బ్లాకువీరులకు గండిపడింది. ఖాళీ అయ్యేదాకా కొంత వేచి ఉండాల్సి వస్తోంది కానీ ఇప్పుడు తిరుమలలో వసతి దొరుకుతోందనే అభిప్రాయం భక్తుల్లో కలుగుతోంది.



మారిన అన్నప్రసాదాలు



ఇప్పుడు ఇంట్లో తింటున్న భావన కలుగుతోంది. గతంలో అన్నం గట్టిగా ఉండేది. స్వామి ప్రసాదం కావడంతో తప్పు పట్టకూడదని ఓ రెండు ముద్దలు తినేసి వెళ్లిపోయేవాళ్లం. ఇప్పుడు సాంబారు, రసం, చెట్నీ.. అన్నీ రుచిగా ఉన్నాయి. వడ కూడా పెడుతున్నారు. స్వామి దర్శనం చేసుకున్నంత తృప్తిగా తింటున్నాం.

- శిరీష, వైజాగ్



శ్రీవారి అన్నప్రసాదాల నాణ్యతలోనూ ఏడాదిలో చాలా మార్పులు వచ్చాయి. వైసీపీ పాలకమండళ్ల కాలంలో దీనిపై వచ్చిన విమర్శలు అన్నీఇన్నీ కావు. 'అసలు ఇది అన్నమేనా, ఎలా తినాలి. మనుషులమా, పసువులమా. కమీషన్లు తీసుకుని చెత్త భోజనం పెడుతున్నారు. మీ ఇంట్లో కూడా ఇలాంటి అన్నమే తింటారా, ఆకలితోనే లేచేశాం' అంటూ అన్నప్రసాదాలపై తీవ్ర ఆవేదన చెందారు. గత ప్రభుత్వంలో ఆర్గానిక్ నైవేద్యం అంటూ రుచి, నాణ్యతలేని అన్నప్రసాదాలను పెట్టేవారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ఈవో, అదనపు ఈవోలు దీనిమీద శ్రద్ధ పెట్టారు. బియ్యం సరఫరా చేసే మిల్లర్లతో పాటు కూరగాయలు సరఫరా చేసే రైతులతో వరుస సమీక్షలు నిర్వహించారు. నాణ్యమైన బియ్యం, కూరగాయలు, ముడిసరులకు వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు పూర్వపు పద్ధతులనే అనుసరిస్తంన్నారు. దీంతో ప్రస్తుతం భక్తులు అన్నప్రసాదాల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేవుడికీ నైవేద్యం దిట్టం పెంచి భక్తులకూ స్వామి నైవేద్య ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకున్నారు.

దర్శనాల దందా తగ్గింది



తిరుమలలో రాజకీయ నాయకుల ఆర్భాటపు దర్శనాలు తగ్గాయి. వీఐపీ బ్రేక్ దర్శనాలు మునుపటిలాగే ఉన్నా, నాయకుల గుంపులు కనిపించడంలేదు. మరీ కొందరు వైసీపీ నాయకులైతే వారం తిరక్కుండానే కొండమీద తమ బృందాలతో కనిపించేవారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇష్టానుసారం వీఐపీ బ్రేక్ టికెట్లు కేటాయించేవారు. జిల్లాకు చెందిన మంత్రులకైతే రోజుకు 30 నుంచి 40 వీఐపీ బ్రేక్ దర్శనాలు కూడా కేటాయించేవారు. టికెట్ల బ్లాక్ అమ్మకాలు ఎక్కువయ్యాయనే విమర్శలూ ఉండేవి. బోర్డు సభ్యులే దుకాణాలు తెరిచేశారని ఆరోపణలు హోరెత్తేవి. ఫలితంగా సాధారణ భక్తులకు చుక్కలు కనిపించేవి. గంటలకు గంటలు పడిగాపులు తప్పేవి కావు. క్యూలైన్లలో వీరికి అన్నపానీయాలు సరిగా అందడంలేదనే విమర్శలుండేవి. ఈ ఏడాదిలో చాలా మార్పులు జరిగాయి. బ్లాక్ మార్కెట్ దాదాపుగా అరికట్టారు. దాదాపు వెయ్యి మందిపై కేసులు నమోదు చేశారు. వీఐపీలకు టికెట్ల కేటాయింపు పరిమితిని బాగా కుదించారు. క్యూలైన్‌లలో చంటిపిల్లలకు తిరిగి పాలు అందిస్తున్నారు. సులభంగా తక్కువ సమయంలో దర్శనం అయ్యేందుకు ఏఐ ఆధారిత వ్యవస్థను ఉపయోగించుకోవాలని టీటీడీ భావిస్తోంది.

'ఉచిత టోకెన్ తీసుకుని వచ్చాం. రెండు గంటల్లోనే దర్శనం పూర్తయింది. సెలవులు కదా ఎక్కువ సమయం పడుతుందేమో అనుకున్నాం. కానీ త్వరగానే బయటకు వచ్చేశాం. తోపులాటలు కూడా ఎక్కడా కనిపించలేదు. ఎక్కడికక్కడ అన్నప్రసాదాలు, మజ్జిగ, పాలు ఇస్తున్నారు.

- వెంకటలక్ష్మీ, విజయవాడ



ఎస్జీటీల బదిలీల్లో గందరగోళం

- జీవో ప్రకారం బదిలీలు నిర్వహించాలన్న యూనియన్లు
- నిబంధనలకు లోబడే నిర్వహిస్తున్నామన్న అధికారులు





కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు - జీవో ప్రతులు చూపుతున్న టీచర్లు

నేటి బదిలీ షెడ్యూల్ : శుక్రవారం ఉదయం 8.30 గంటలకు సీరియల్ నంబరు 1001 నుంచి మొదలై 1500 వరకు సాగుతుంది. మధ్యాహ్నం 2.30 గంటలకు సీరియల్ నంబరు 1501తో మొదలుపెట్టి 2000 వరకు బదిలీలు నిర్వహిస్తామని డీఈవో వరలక్ష్మి తెలిపారు.

చిత్తూరు సెంట్రల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ రోజుకో మలుపు తిరుగుతోంది.స్పౌజ్ కేసుల్లో జీవో ప్రకారం బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు, టీచర్లు పట్టుపడుతుండగా నిబంధనల ప్రకారమే చేస్తున్నామంటూ విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. చిత్తూరు పర్మన్ మెమోరియల్ స్కూల్లో మంగళవారం డీఈవో వరలక్ష్మి ఆధ్వర్యంలో మొదలైన ఎస్జీటీల మ్యానువల్ కౌన్సెలింగ్‌లో దాదాపు 800మందికి పైగా బదిలీ అయ్యారు.వరుస సంఖ్య 703లోని ఎస్జీటీతో స్పౌజ్ పాయింట్స్ వినియోగంపై మొదలైన సమస్య పెద్దదైంది.గురువారం ఉదయం 11 గంటలకు 501 వరుస సంఖ్య నుంచి సాఫీగా మొదలైన బదిలీ కౌన్సెలింగ్ సాయంత్రానికి వేడెక్కింది.జీవో ప్రకారం కౌన్సెలింగ్ చేపట్టాలి, కంపల్సరీ స్పౌజ్ అభ్యర్థులకు న్యాయం చేయాలి అంటూ 5 గంటలకు ఎస్జీటీలు నిరసనకు దిగారు.భార్యాభర్తలు ఒకే ప్రాంతంలో 8 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుంటే ఖచ్చితమైన బదిలీ కిందికి వస్తారు. పాయింట్ల ఆధారంగా మొదట వచ్చే భర్త/భార్య జిల్లాలో ఏ ప్రాంతానికైనా బదిలీ కోరుకునే వెసులుబాటు ఉంది. తదుపరి వచ్చే టీచర్ భర్త/భార్య కోరుకున్న సమీప ప్రాంతానికి వెళ్లాల్సి ఉందని అధికారులు చెప్పారు.అయితే ఇద్దరూ తలో వైపు వెళతామంటూ పట్టుబడుతుండడంతోనే దుమారం రేగుతోందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఎస్జీటీల ఆందోళన సమాచారంతో డీఆర్వో మోహన్ కుమార్ కౌన్సెలింగ్ సెంటర్‌కు చేరుకుని డీఈవో వరలక్ష్మితో పాటు ఆర్జేడీ శామ్యూల్‌తో ఫోన్‌లో చర్చించారు. బదిలీ జీవోలో వెసులుబాటు ఉన్నంత వరకు న్యాయం చేస్తామని ఎస్జీటీలకు హామీ ఇచ్చాక 6.30 గంటలకు కౌన్సెలింగ్ మళ్లీ మొదలై రాత్రి 12 గంటల వరకు కొనసాగింది.

'ఫేక్' నాటకం ఎవరిది?

- వివరాలు 6లో -

- నకిలీ ఉత్తర్వులతో గంగమ్మ గుడిలోని ఐదుగురికి పదోన్నతులు
- వాస్తవం వెలుగుచూడటంతో సస్పెన్షన్.. క్రిమినల్ కేసులు
- లబోదిబోమంటున్న భజంత్రీలు

ఐదుగురు భజంత్రీలకు పదోన్నతులు.. పేరిట 'ఫేక్' నాటకం ఆడిందెవరు? ఆడించింది ఎవరు? దీని వెనుక వారికి ఉన్న ప్రయోజనం ఏమిటి? ఎవరి కళ్లలో ఆనందం చూడాలని.. ఎవరిని సంతృప్తి పరచాలని నకిలీ ఉత్తర్వులు తయారు చేశారు? ఇంకా సమాధానం దొరకని ప్రశ్నలివి. వైసీపీ కాలంనాటి ఈ ఫేక్ డ్రామా ఇప్పుడు వెలుగు చూడటంతో ఆ ఐదుగురు సస్పెండయ్యారు. క్రిమినల్ కేసులు ఎదుర్కోనున్నారు. తిరుపతి గంగమ్మ గుడిలోని ఈఘటనపై ఆరా తీస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లబ్ధిదారుల గుర్తింపు

తిరుపతి(ఎంఆర్‌పల్లె), జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాన సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు అర్హులైన రైతులను గుర్తించినట్లు జిల్లా వ్యవసాయధికారి ప్రసాద్‌రావు తెలిపారు. 1,45,360 మంది రైతులను గుర్తించినట్లు వెల్లడించారు. జాబితాను ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని, అక్కడి సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈనెల 20వ తేదీలోపు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే 3,180మంది రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకున్నారని తెలిపారు. అర్హులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.20వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాల కార్మికులను ప్రోత్సహిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి వెంకటనాగ పవన్

గూడూరు అర్బన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బాల కార్మికులను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోడం జరుగుతుందని ఏడవ అదనపు జిల్లా జడ్జీ వెంకటనాగ పవన్ అన్నారు. గురువారం మండలంలోని చెన్నూరు గ్రామంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. 6 నుంచి 14 ఏళ్ల లోపు వయస్సు గల బాల, బాలికలను ఎటువంటి పనుల్లో చేర్చుకోకూడదన్నారు. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం ప్రతిఒక్కరి బాధ్యత అని, బాలల చేత బలవంతంగా పనులు చేయించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి రాజేష్, న్యాయవాదులు కోటేశ్వరరావు, హరిప్రసాద్, రూరల్ ఎస్‌ఐ మనోజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం: కురుగొండ్ల


కేక్‌కట్ చేస్తున్న కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిఅయిన సందర్భంగా వెంకటగిరిలోని టీడీపీ కార్యాలయంలో గురువారం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో పులికొల్లు రాజేశ్వరరావు, రామదాసు గంగాధరం, పప్పు చంద్రమౌళిరెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, సీసీ నాయుడు, అవ్వారు సత్యనారాయణ, బీరం రాజేశ్వరరావు, కాపా శ్రీనివాసులు నాయుడు, మంకు ఆనంద్, మల్లారపు బాబు, చంగారావు పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం


రథోత్సవంలో వెంకటేశ్వరస్వామి

గూడూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక రాజావీధిలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి రథంలో ఉంచి పూజలు జరిపారు. అనంతరం పట్టణపురవీధుల్లో భక్తులు స్వామివారి రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై ఉంచి గ్రామోత్సవం జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీకంటి రామమోహన్‌రావు, ఈవో రవికృష్ణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


డ్రోన్‌ను పంపిణీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

వాకాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని మండల వ్యవసాయశాఖ అధికారిణి దీప అన్నారు. గురువారం వాకాడు సచివాలయం-1లో ఉన్న రైతుసేవా కేంద్రంలో లోకసాయి గ్రూపునకు 80 శాతం రాయితీతో డ్రోన్ అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ రైతులు సులభపద్ధతిలో తక్కువ ఖర్చుతో పంటపొలాలకు పిచికారి చేసుకునేందుకు డ్రోన్‌లను రాయితీపై అందజేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం: కాంగ్రెస్


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాబు, పక్కన నాయకులు వెంకటాచలపతి, శేఖర్ తదితరులు

సూళ్లూరుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలగురువం బాబు అన్నారు. గురువారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లాలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంలో వైసీపీ విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. 2014 తరువాత రాష్ట్రంలో కనుమరుగైన కాంగ్రెస్ పార్టీ వైఎస్ షర్మిల పీసీపీ బాధ్యతలు తీసుకున్న తరువాత బలపడిందన్నారు. ఈనెల 13న వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా జరిగే సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటాచలపతి, దేవదానం, జానకిరాము, శేఖర్, పొన్నా చిన్నయ్య, సునీల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంక్షేమంతో కూడిన అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నాయుడుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సంక్షేమంతో కూడిన అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగిస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు కందల కృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిఅయిన సందర్భంగా నాయుడుపేట గడియారం సెంటర్‌లో కేక్ కట్ చేశారు. టీడీపీ నాయకులు కామిరెడ్డి అశోక్‌రెడ్డి, పాదర్తి ప్రకాష్, అత్తికాయల సుబ్రహ్మణ్యం, చిరువెళ్ల మునిరాజ, ఆళ్ల రాజారెడ్డి, చిట్టిబాబు, కృష్ణమూర్తి రాజు, వాకిరి వెంకటేశ్వర్లు, నారాయణరాజు, మహదేవయ్య నాయుడు, సులేమాన్, సిరాజ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదం బాధాకరం

వెంకటగిరి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం బాధాకరమని వెంకటగిరి నియోజకర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. మృతుల ఆత్మకుశాంతి చేకూరాలన్నారు.

పినాకిని ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం

చిల్లకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓడూరు సమీపంలో పినాకిని ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు... గురువారం చెన్నై నుంచి విజయవాడ వెళుతున్న పినాకిని ఎక్స్‌ప్రెస్ ఓడూరు రైల్వేస్టేషన్ సమీపంలోకి రాగానే ఆవు దూడ అకస్మాత్తుగా పట్టాలపైకి రావడంతో రైలు వాటిని ఢీకొంది. దీంతో రైలు ఇంజన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. రైల్వే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టడంతో అర్ధగంట ఆలస్యంగా ఎక్స్‌ప్రెస్ బయలుదేరింది. ఈ ప్రమాదంలో ఆవుదూడ అక్కడికక్కడే మృతిచెందాయి.

రేషన్ బియ్యం స్వాధీనం

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాత శివాలయం వీధిలో అక్రమంగా తరలిస్తున్న 50బస్తాల రేషన్ బియ్యాన్ని ఎస్‌ఐ ఆదిలక్ష్మి స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం పాత శివాలయంవీధిలో తనిఖీలు నిర్వహించగా రమేష్ ఇంటి నుంచి మినీవ్యాన్‌లో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా అగ్రహారపేట, కోళ్లఫారం, ఆవనీ అపార్ట్‌మెంట్, శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు, రాజగోపాలపురం, శ్రీరామ్‌నగర్‌కాలనీ, అశోక్‌నగర్, జువ్వలపాళెం, విన్నమాల తదితర ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆ శాఖ పట్టణ ఏఈ శివకృష్ణ తెలిపారు.

భూ ఆక్రమణలపై చర్యలు

ఓజిలి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎక్కడైనా భూ ఆక్రమణలు జరిగితే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పద్మావతి అన్నారు. మండలంలోని ఆరిమేనిపాడు, పరిసర ప్రాంతాల్లో ఇటీవల జరిగిన భూ ఆక్రమణలపై ఆమె మాట్లాడారు. ప్రభుత్వ, బంజరు, గ్రామనత్తం భూముల ఆక్రమణకు పాల్పడితే పోలీసు కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఆయా గ్రామాల పరిధిలోని వీఆర్వోలు భూ ఆక్రమణలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేకించి నిషేధిత బోర్డులు పెట్టిన ప్రాంతాల్లో ఆక్రమణలు కొనసాగితే కఠినంగా వ్యవహరిస్తామని తహసీల్దారు స్పష్టం చేశారు.

అదృశ్యంపై ఫిర్యాదు

వెంకటగిరి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బంగారుపేటకు చెందిన కవిత(19) రెండు రోజులుగా కనిపించడం లేదని తల్లిదండ్రులు గురువారం ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ భవాని తెలిపారు. అదే విధంగా డొమ్మరాపాళెం గ్రామానికి చెందిన కృష్ణయ్య(75) కనిపించడం ఆయన కుమారుడు రాంబాబు ఫిర్యాదు చేశారు.

యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

అడుగంటుతున్న భూగర్భజలాలు

పెళ్లకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ముమ్మారెడ్డిగుంట నుంచి తాళ్వాయిపాడు వరకు సుమారు 20 కిలో మీటర్ల పొడవున స్వర్ణముఖినది ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల విలువ చేసే ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలను ఉపయోగించి తోడేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా ముమ్మారెడ్డిగుంట, పుల్లూరు, కలవకూరు, చింతపూడి, కప్పగుంటకండ్రిగ, చావాలి, చెంబడిపాలెం, పెన్నేపల్లి, తాళ్వాయిపాడు తదితర గ్రామాల వద్ద స్వర్ణముఖినదిలో భారీ ఎత్తున ఇసుకను తవ్వి తరలించడంతో అక్కడ పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఇటీవల చింతపూడి గ్రామ సమీపంలోని నదిలో తాగు, సాగునీటి బోరు బావులు వద్ద హిటాచీలను ఉపయోగించి ఇసుక త్వకాలు జరుపుతుండగా రైతులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రైతులకు వాహనదారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయకపోతే భూగర్భజలాలు రోజురోజుకు అడుగంటిపోయి నీటి కష్టాలు ఏర్పడే ప్రమాదం ఉంది.


కప్పగుంటకండ్రిగ సమీపంలో స్వర్ణముఖినదిలో ట్రాక్టర్లకు ఇసుక నింపుతున్న అక్రమార్కులు

సుపరిపాలనతో ప్రజల్లో సంతోషం: పాశిం



విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ - హాజరైన నాయకులు, జనసందోహం

గూడూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన అంతమై... సుపరిపాలనకు నాందిపలికిన తొలి వసంతం ప్రజల్లో సంతోషాన్ని నింపిందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఆస్పత్రి రోడు మీదుగా టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అరాచకపాలన సాగించడంతో అన్నివర్గాల ప్రజలు అవస్థలు పడ్డారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు సుపరిపాలన అందిస్తూ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అన్నక్యాంటీన్లు, దీపం పథకం, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరిచిందన్నారు. గురువారం తల్లికి వందనం పథకానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తానని సునీల్ కుమార్ అన్నారు. అలాగే గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేసేందుకు, ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పట్టణంలోని రూ.5.13 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తానంకి నానాజీ, శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీం, ఆరికట్ల మస్తాన్ నాయుడు, మట్టం శ్రావణి, లీలావతి, కిషోర్‌నాయుడు, వెంకటేశ్వర్లు రెడ్డి, సర్వోత్తమరెడ్డి, మధు సూదన్‌రెడ్డి, బిందురెడ్డి, దయాకర్, బాలకృష్ణమనాయుడు, పురుషోత్తంరెడ్డి,ముని గిరీష్, పేటేటి చంద్రనీల్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: విజయశ్రీ


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, పక్కన టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, రమేష్, ఏజీ కిషోర్ తదితరులు

సూళ్లూరుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణంలోని రైల్వేగేటు వద్దనున్న టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంస పాలనకు స్వస్తి పలికి ఏడాది అయ్యిందన్నారు. తమ ప్రభుత్వం ఏడాదిలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడమే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచారని, పాఠశాల ప్రారంభం రోజునే తల్లికి వందనం నగదు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో అధికారులు, నాయకులు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, నాయకులు చిట్టేటి పెరుమాల్, గాడి నారాయణరెడ్డి, సుబ్రహ్మమణ్యం, కొక్కు శంకరయ్య, వెంకట సుబ్బయ్య, అలవల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో పట్టాలెక్కిన అభివృద్ధి: నెలవల

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): గాడితప్పిన వ్యవస్థలను చక్కదిద్ది కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పట్టాలెక్కించిందని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం నాయుడుపేట టీడీపీ కార్యాలయంలో నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులతో కలసి భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో ఏడాది పాలనలో ప్రజా సంక్షేమమే పరమావధిగా, అభివృద్ధే లక్ష్యంగా కృషి చేశారన్నారు. ప్రజా రాజధాని అయిన అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి తన అపార అనుభవంతో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను రప్పించడంతో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి అమలుపరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, పెసల కిషోర్‌బాబు, రఫీ, నెలవల రాజేష్, మైలారి రాజశేఖర్, నిత్య కృష్ణారెడ్డి, సంచి కృష్ణయ్య, సుధీర్‌రెడ్డి, ముత్యాలయ్య, అవధానం సుధీర్, పొట్లపూడి రాజేష్, చెంచయ్య, ప్రసాద్‌నాయుడు, పల్లమాల రామిరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు

అక్షరాభ్యాసం

సూళ్లూరుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణం గణపతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ అధికారిణి జ్యోతికిరణ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం గురించి వివరించారు. సూపర్ వైజర్ మనూష సింగ్, అంగన్‌వాడీ వర్కర్ సునీత పాల్గొన్నారు.

వెంకటగిరి టౌన్: పట్టణంలోని 3వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం సీడీపీవో షంషాద్ బేగం నిర్వహించారు. చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రభావతి, ఎంఈవో బాబయ్య, కార్యకర్తలు భాగ్య, శ్రీదేవి, మనుషా పాల్గొన్నారు.

కోట: మండల పరిధిలోని చెందోడు, శ్యామసుందరపురం, గూడలి, దక్షిణపొలం, టమెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం జరిగింది. సీడీపీవో మునికుమారి, సూపర్ వైజర్లు కృష్ణమ్మ, కవిత ఆధ్వర్యంలో చిన్నారులచేత అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ ప్రీస్కూళ్లపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

నూతన వరి విత్తనాలతో అధిక దిగుబడి


రైతులకు నూతన వరి విత్తనాలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త విజయశ్రీ

డక్కిలి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వరిలో నూతనంగా వచ్చిన డీఆర్‌ఆర్ ధర్ 60, జింక్ బయో ఫోర్టిఫయిడ్ రకాల సాగు వల్ల ఖర్చు తగ్గి అధిక దిగుబడి వస్తుందని వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త విజయశ్రీ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని దేవునివెల్లంపల్లిలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో ఆకుల రంగు ద్వారా పోషక లోపాలను గుర్తించే లీఫ్ కలర్ చార్ట్ ద్వారా ఎలా పరిరక్షించుకోవాలో వివరించారు. నిమ్మలో సమగ్ర పోషక యాజమాన్యం, ఖరీఫ్ పంటలకు సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త బండెప్ప, మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అరాచకం నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రం

తడ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో అరాచకం రాజ్యమేలిందని... ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళీరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం స్థానిక బజారుకూడలిలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొమ్మన శ్రీధర్, సెల్వం, నీలకంఠం, వేలూరు చంద్రయ్య, రవి, రాజారెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీనివాసన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

బాలాయపల్లి, 12(ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మోమిడి ఆయుష్ వైద్యాధికారి, యోగాంధ్ర మండల పర్యవేక్షణ అధికారి డాక్టర్ శేఖర్ అన్నారు. గురువారం మండలంలోని వెంగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధన చేయడం వల్ల మానసిన ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత, వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరుణకుమారి, డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రాజు, మునీంద్ర, దయాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు

గూడూరు అర్బన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామలింగాపురం గ్రామంలో గురువారం తిరుపతి వెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (సిమ్స్) ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా సులభంగా నయం చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సల్మా, లీలాకృష్ణ, పద్మావతి, చైతన్యభాను, సిబ్బంది నాగేశ్వర్‌రెడ్డి, శశికళ పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్ల పంపిణీ

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎల్‌ఏ సాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను ప్రధానోపాధ్యాయురాలు మీనాకుమారి అందజేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ నెలవల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రామమోహన్, గడదాసు వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, జీవీ నాయుడు, సుభాష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

కోట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెందోడులో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. తమ పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన చేస్తున్నారని, విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తున్నారని ఉపాధ్యాయులు చెప్పారు. విద్యార్థులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు.



గజ వాహనంపై ప్రసన్నుడు

వడమాలపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వడమాలపేట మండలం అప్పలాయగుంటలో ప్రసన్నవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం హనుమంత, రాత్రి గజ వాహనంపై ఉత్సవర్లు ఊరేగారు. ఉదయం నిత్యకైంకర్యాలు ముగిశాక.. కోదండ రాముడి అలంకారంలో స్వామివారు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం పద్మావతి, ఆండాళ్ సమేత ప్రసన్న వేంకటేశ్వరుడికి నూతన పట్టువస్త్రాలు ధరింపచేసి వసంతోత్సవాన్ని నిర్వహించారు. ఉభయ దేవేరులతో పాటు దేవదేవుడిపై అర్చకులు పసుపు నీళ్లు చల్లుతూ గోవింద నామాలు పఠించారు. రాత్రి గజ వాహనంపై ప్రసన్న వెంకటేశ్వరుడు మాడవీధుల్లో ఊరేగారు. డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, కంకణభట్టార్ తిప్పయ్యఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



హనుమంతు వాహనంపై స్వామివారు - గజవాహనం అధిరోహించిన వెంకటేశ్వరుడు

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.3.49 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 79,296

తలనీలాలు సమర్పించినవారు: 33,511



గంగమ్మకే శఠగోపం!

● ఫేక్ ఉత్తర్వులతో ప్రమోషన్లు ● వైసీపీ హయాంలో జరిగిన నకిలీ కథ ● ఐదుగురిపై సస్పెన్షన్ వేటు, క్రిమినల్ కేసు ● బలిపశువులుగా భజంత్రీలు ● పరారీలో కంప్యూటర్ ఆపరేటర్

తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో భజంత్రీలుగా పనిచేస్తున్న ఐదుగురు సిబ్బందిని వైసీపీ అధికారంలోని కొందరి చర్య వలన బలిపశువులగా మారారు. దేవదాయశాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చాయంటూ పదోన్నతి కల్పించేసి వారి కళ్లల్లో నింపిన ఆనందాన్ని మూన్నాళ్ల ముచ్చటగా మార్చారు. కమిషనర్ పేరిట వచ్చిన పదోన్నతి ఉత్తర్వులు ఫేక్ అని తేలడంతో ఐదుగురిపై సస్పెన్షన్ వేటు పడింది. క్రిమినల్ కేసూ నమోదైంది.

- తిరుపతి ఆంధ్రజ్యోతి

ఉమ్మడి ఏపీలో దేవదాయ, ధర్మదాయ శాఖ పరిధిలోని ప్రధాన ఆలయాల్లో భజంత్రీలు (వాయిద్యకారులను) నియమించాలని 2008లో అప్పటి ప్రభుత్వం భావించింది. ఈక్రమంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి 9 మందిని భజంత్రీలు పేరిట నియమించారు. కొంతకాలానికి టైం స్కేల్ ఇచ్చారు. 15 ఏళ్లకు పైగా పనిచేస్తున్నామని, తమను గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 సిబ్బందిగా పదోన్నతి కల్పించాలని పలు సార్లు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇస్తూ వచ్చారు. ఈక్రమంలో కొందరు హామీలు కూడా ఇచ్చారు. ఈ క్రమంలో భజంత్రీలు జి.శివకుమార్ (నాదస్వరం), పి.వెంకటసుబ్బయ్య (డోలు), ఆర్.జయరాం (డోలు) 2022 డిసెంబరు 30న గ్రేడ్1గా పదోన్నతి పొందినట్టు కమిషనరు కార్యాలయం ఉత్తర్వు గంగమ్మ ఆలయ కార్యాలయంలో ప్రత్యక్షమైంది. అప్పుడు ఈవోగా ఉన్న మునికృష్ణయ్య 2023 జనవరి 1న గ్రేడ్-2 కేడర్ కింద విధులు నిర్వహిస్తున్న వీరికి గ్రేడ్-1గా పదోన్నతి ఇచ్చేశారు. అనారోగ్య కారణాలతో 2023 అక్టోబరు 1న ఈవో మునికృష్ణయ్య విధుల్లో ఉండగానే మృతిచెందారు. తమతో పాటు పనిచేసిన ముగ్గురికి పదోన్నతి రావడంతో మరికొంతమంది ప్రయత్నించారు. మునికృష్ణయ్య మృతి తర్వాత ఈవోగా వచ్చిన మమత టేబుల్‌పై దేవదాయ శాఖ కమిషనర్ నుంచి వచ్చినట్టు మరో ఉత్తర్వు కనిపించింది. భజంత్రీగా ఉన్న పి.అయ్యప్పను రికార్డు అసిస్టెంట్‌గా, పి.రెడ్డెమ్మ (నాదస్వరం)ను గ్రేడ్-1గా పదోన్నతి ఇస్తున్నట్టు సదరు ఉత్తర్వులో ఉంది. అయితే ఈవో ఉత్తరు కాపీని ముందు, వెనుక చూడకుండా ముందు ఈవో ఇచ్చారు కదా అని వీరికీ పదోన్నతి ఇచ్చేశారు.

ఫేక్ అని బయట పడిందిలా..

'భజంత్రీని రికార్డు అసిస్టెంట్‌గా ఎలా ఇస్తారని? దీనిపై విచారించి చర్యలు తీసుకోకపోతే ఆలయం వద్ద ఆందోళన చేస్తాం' అనే సారాంశంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో దేవదాయశాఖ ఆర్జేసీకి ఎవరో వాట్సప్‌లో మెసేజీ పంపారు. తనకు వచ్చిన మెసేజీని ఏప్రిల్ 23న గంగమ్మ ఆలయ ఈవో జయకుమార్‌కు పంపి.. సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆర్జేసీ ఆదేశించారు. దీనిపై ఈవో విచారణ చేపట్టారు. కార్యాలయంలో ఉన్న ఉత్తర్వులు.. కమిషనర్ కార్యాలయంలో లేకపోవడం, కేవలం వాట్సప్, మెయిల్లో ఉత్తర్వులు వచ్చినట్టు ఉండడం, వాటి ఆధారంగా అప్పటి ఆలయ ఈవోలు మునికృష్ణయ్య, మమత వీరికి పదోన్నతలు ఇచ్చినట్టు నిర్ధారణ అయింది. ఆ మేరకు ఆయన ఉన్నతాధికారులకు నివేదక పంపారు. దీంతో ఐదుగురు భజంత్రీలను సస్పెండ్ చేసి పోలీసు కేసు పెట్టాలని అధికారులు ఆదేశించారు. కంప్యూటర్ ఆపరేటర్ పి.సి.నవీన్ కృష్ణ కుమార్ మెయిల్లో ఉత్తర్వులు వచ్చాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది వెలుగులోకి వచ్చిన వెంటనే ఆపరేటర్ నవీన్ పరారీలో ఉన్నాడు. అతడిని విచారిస్తే తప్ప అసలు విషయాలు బయటకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. కాగా నకిలీ ఉత్తర్వుల వెనుక తమకెలాంటి ప్రమేయం లేదని భజంత్రీలు వాపోతున్నారు. పదోన్నతలు వచ్చాయని అధికారులు చెబితేనే తమకు తెలిసిందని విలపిస్తున్నారు.



మోగింది బడి గంట

● మొదటి రోజు 20 శాతం మందే హాజరు ● పంపిణీకి సిద్ధంగా పాఠ్యపుస్తకాలు, కిట్లు



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్రావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి. సురేష్.

తిరుపతి(విద్య), జూన్ 12(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు గురువారం పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థులు మాత్రం అతితక్కువగానే పాఠశాలలకు హాజరయ్యారు. సుమారు 3 లక్షల మంది విద్యార్థులు తరగతులకు హాజరు కావాల్సి ఉండగా కేవలం 20 శాతం మాత్రమే వచ్చినట్టు విద్యాశాఖాధికారులు వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన తర్వాత రోజుల్లోనే రెండో శనివారం, ఆదివారం ఉండటంతో విద్యార్థులు పెద్దగా రాలేదు. సోమవారం నుంచి పూర్తి స్థాయిలో బడిబాట పడతారని అంచనా వేస్తున్నారు. తొలిరోజు వచ్చిన విద్యార్థులకు యూనిఫాం క్లాత్, పాఠ్య.. నోటుపుస్తకాలు, డిక్షనరీలను సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి. సురేష్ పంపిణీ చేశారు. కాగా, ఎన్నడూ లేనివిధంగా పాఠశాలలు పునఃప్రారంభమైన తొలిరోజునే విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామిగ్రి అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లను అధికారులు పాఠశాలలకు చేర్చారు. స్టూడెంట్ కిట్‌లో బ్యాగ్, మూడు జతల యూనిఫాం క్లాత్, బూట్లు, రెండు జతల సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, బెల్టు ఉంటాయి. నోట్‌బుక్స్, బ్యాగ్‌లు, బెల్టులు, డిక్షనరీలు పూర్తిస్థాయిలో పాఠశాలలకు చేరాయి. యూనిఫారం, బూట్లు మాత్రం కొంతమేరకు ఇంకా సరఫరా కావాల్సి ఉంది.



తిరుపతిలోని ఎంజీఎం స్కూల్ వద్ద విద్యార్థులు

పాఠశాలలకు చేరిన కిట్లు ఇలా

	కావాల్సినవి	చేరినవి	చేరాల్సినవి
నోట్‌బుక్స్	812148	812148	0
బ్యాగ్స్	143330	143330	0
యూనిఫాం	143330	96448	46842
బూట్లు	145464	65595	79869
బెల్టులు	103382	103382	0
డిక్షనరీలు	12550	12550	0

పాఠశాలల వర్గీకరణ:

ఇదివరకు రాష్ట్రంలో మొత్తం 6 రకాల పాఠశాలలు ఉండేవి. కూటమి ప్రభుత్వం దీనిని 9గా విభజించింది. ఆమేరకు పాఠశాలలు, విద్యార్థుల వివరాలివీ

● జిల్లాలో 2,264 ప్రభుత్వ పాఠశాలల్లో 1,42,356 మంది చదువుతున్నారు. , ఫౌండేషనల్ స్కూల్స్ : 1,054

బేసిక్ ప్రైమరీ స్కూల్స్ : 301

మోడల్ ప్రైమరీ స్కూల్స్ : 613

అప్పర్ ప్రైమరీ స్కూల్స్ : 8

హైస్కూల్స్, హైస్కూల్ ప్లస్‌లు : 262 , ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు : 26

● 803 ప్రైవేటు పాఠశాలల్లో 1,55,784 మంది విద్యార్థులున్నారు.

ప్రీ ప్రైమరీ : 250 పాఠశాలలు

అప్పర్ ప్రైమరీ : 138

సెకండరీ : 290

హైస్కూల్స్ : 123

ప్రైవేట్ ఎయిడెడ్ : 2



హాజరు నమోదుకు ఉపాధ్యాయుల కుస్తీ

ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ రూ. 600

పాఠశాలల వర్గీకరణ నేపథ్యంలో జిల్లాలో కొన్ని పాఠశాలలు దగ్గరి ప్రాంతాల్లోని ఇతర పాఠశాలల్లో విలీనమయ్యాయి. దీంతో ఆ ప్రాంతం నుంచి విద్యార్థులు మరో ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చింది. ఈ విద్యార్థులను వదిలేయకుండా ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ చార్జిలు చెల్లించి మరీ బడిబాట పట్టిస్తోంది. గతంతో పోలిస్తే ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలోని మెర్జ్ చేసిన పాఠశాలలకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ రవాణా భత్యం కింద రూ.600 చెల్లిస్తోంది. ఇలా రవాణా భత్యం చెల్లించాల్సిన విద్యార్థులు జిల్లాలో 11,500 మంది ఉన్నట్టు తెలుస్తోంది.

ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేయండి

● అకడమిక్ క్యాలెండర్‌ను విధిగా పాటించాలి

● పిల్లలతో యోగా చేయించాలన్న డీఈవో

తిరుపతి(విద్య), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా ఈనెల 21 వరకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేయాలని డీఈవో కేవీఎన్ కుమార్ ఉపాధ్యాయులను గురువారం ఆదేశించారు. పాఠశాలల్లో చేరికలను 100 శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వర్గీకరించిన ప్రకారమే విద్యార్థులను తరగతుల్లో కూర్చోబెట్టాలని సూచించారు. విద్యార్థులకు జారీ చేసిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులు కొత్తగా వెళ్లిన పాఠశాలలకు అందించాలన్నారు. అకడమిక్ క్యాలెండరును తప్పనిసరిగా అనుసరించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, శుభ్రతతో వడ్డించాలన్నారు. సన్న బియ్యంతోనే వండాలని, పాత బియ్యం స్టాక్ ఉంటే వాటిని వాడొద్దని సూచించారు. విద్యార్థులందరిచేత యోగాచేయించాలని, తరగతుల వారీగా యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించాలని చెప్పారు. లీప్ యాప్‌లో ఉపాధ్యాయులందరూ ఫేసియల్ అటెండన్స్ వేయాలన్నారు.



డీఈఓ కేవీఎన్ కుమార్

● ఘాట్‌రోడ్లలో మరమ్మతులు

నెమ్మదిగా వెళ్లండి!

వాహనదారులకు టీటీడీ హెచ్చరికలు

తిరుమల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్లలో మరమ్మత్తులు జరుగుతున్నాయని, వాహనదారులు అప్రమత్తంగా వాహనాలను నడపాలని టీటీడీ గురువారం ఓ ప్రకటన ద్వారా హెచ్చరించింది.ఘాట్‌రోడ్లను మూసివేయకుండానే మరమ్మత్తు పనులను త్వరితంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపింది. వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలని, చేరాల్సిన సమయం కన్నా గంట ముందుగా బయలుదేరాలని సూచనలు చేసింది. అత్యవసర సేవలకు టీటీడీ టోల్‌ఫ్రీ 155257ను సంప్రదించాలని పేర్కొంది.

పీజీ సెట్‌కు 86 శాతం హాజరు

● 25న ఫలితాల వెల్లడి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వర్సిటీల్లో పీజీ ప్రవేశానికి ఈ నెల 9 నుంచి 12వ తేదీ దాకా చేపట్టిన పీజీ సెట్‌కు 86 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. 25,688 మంద దరఖాస్తు చేసుకోగా, 22 వేల మంది పరీక్షలు రాశారు. పీజీసెట్ ఫలితాలు ఈ నెల 25వ తేదీ విడుదల చేయనున్నట్లు కన్వీనర్ పీసీ వేంకటేశ్వర్లు, కో-కన్వీనర్ కె.సురేంద్రబాబు గురువారం తెలిపారు.

ఆర్టీసీ దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(ఆర్టీసీ), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా పరిధిలో 79 వాణిజ్య దుకాణాలకు టెంటర్లు ఆహ్వానిస్తున్నట్లు డీపీటీవో వెంకటరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోపు పనిదినాలు, వేళల్లో ఆయా డిపోల మేనేజర్ కార్యాలయాల్లో దరఖాస్తులు అప్పగించాలని పేర్కొన్నారు. అదే రోజున 3గంటలకు టెండరుదారుల సమక్షంలో దరఖాస్తులు తెరవనున్నట్లు తెలిపారు. రెండేళ్ల వరకు కాలపరిమితి ఉంటుందని, ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షాపుల వివరాలిలా ఉన్నాయి.

తిరుపతి సీబీఎస్‌లోని శ్రీహరి బస్టాండులో 16, శ్రీనివాసం బస్టాండులో 7, కమర్షియల్ కాంప్లెక్స్‌లో 4, ఏడుకొండల బస్టాండులో 2. రేణిగుంట 1, పాకాల 9, భాకరాపేట 4, శ్రీకాళహస్తి 9, ఏర్పేడు 1, పుత్తూరు 2, బాలాయపల్లి 1, వెంకటగిరి 2, వాకాడు 11, సూళ్లూరుపేట 2, నాయుడుపేట 2, తడ1, చిల్లకూరు 2, గూడూరు 2, ఓజిలి 1 ఉన్నాయి.

పీసీసీ చీఫ్ షర్మిల పర్యటన వాయిదా

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తిలో శుక్రవారం జరగాల్సిన పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పర్యటన వాయిదా పడింది. అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం కారణంగా ఆమె పర్యటనను వాయిదా వేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన మేరకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీకాళహస్తిలో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం.. కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొనాల్సి వుంది. కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదంతో ఈ సమావేశాలను వాయిదా వేసుకున్నారు.

78 పరిశ్రమలకు సేఫ్టీ అధికారులు

నియామకానికి ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కార్మికులకు ప్రమాదాలు, అనారోగ్యం సంభవించే అవకాశాలున్న 78 పరిశ్రమలలో సేఫ్టీ అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. వెయ్యి మందికి మించి వర్కర్లు పనిచేస్తున్న పరిశ్రమల్లోనూ, అలాగే 250 మందికి మించి వర్కర్లు పనిచేస్తున్న ప్రమాదకర పరిశ్రమల్లోనూ సేఫ్టీ అధికారుల నియామకానికి గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది.

టీటీడీ ప్రాణదానం ట్రస్టుకు రూ.10 లక్షలు



అదనపు ఈవోకు చెక్కు అందజేస్తున్న లోకేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి

తిరుమల/నాయుడుపేట, జూన్12(ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు గురువారం రూ.10 లక్షలు విరాళంగా అందింది. నాయుడుపేటకు చెందిన పోతిరెడ్డి లోకేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి ఈ విరాళం చెక్‌ను తిరుమలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. వారి వెంట వై.రాఘవేంద్ర ఉన్నారు.



ఏటీఎం గదిలో నాగుపాము

తిరుమల, జూన్12(ఆంధ్రజ్యోతి): తిరుమలలోని ఎస్వీ మ్యూజియం సమీపంలోని ఓ ఏటీఎం గదిలోకి నాలుగు అడుగుల నాగుపాము ప్రవేశించింది. అక్కడి సిబ్బంది గుర్తించి బయటకు పరుగు తీశారు. వీరి సమాచారంతో పాములు పట్టే టీటీడీ ఉద్యోగి భాస్కర్‌నాయుడు చేరుకుని పామును పట్టుకున్నాడు. వాసవి భవనంలోని స్టోర్‌లో కూడా సుమారు ఐదు అడుగుల పొడవైన జెర్రిపోతు పాము చొరబడింది. దీనిని కూడా ఆయన చాకచక్యంగా పట్టుకున్నారు. ఈరెండు పాములను అడవిలో విడిచిపెట్టారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

హత్యాయత్నం కేసులో నిందితురాలి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో బుధవారం జరిగిన హత్యాయత్నం ఘటనలో నిందితురాలిని గురువారం అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ నాగార్జున రెడ్డి కథనం మేరకు.. సుబ్బారెడ్డి నగర్‌కు చెందిన గీత, ఆమె కుమారుడు హేమకుమార్ జనవరిలో నెల్లూరుకు చెందిన కుమారికి ఎంబ్రాయడరీ మిషన్‌ను రూ.4 లక్షలకు విక్రయించి డబ్బు తీసుకున్నారు. నెలలు గడచినా ఎంబ్రాయడరీ మిషన్ ఇవ్వలేదు. దీంతో పలుసార్లు గీతను అడిగారు. ఈ క్రమంలో రూ3.40 లక్షలు తిరిగి ఇచ్చేశారు. మిగిలిన రూ 60 వేలు మాత్రం ఇవ్వకుండా తిప్పుకొంటున్నారు. దీంతో గీత ఇంటికి కుమారి వచ్చి డబ్బుల విషయమై గొడవ పడ్డారు. అదే సమయంలో హేమకుమార్ బయటకు వచ్చి కుమారితో మాట్లాడుతుండగా.. ఆమె తన వెంట తెచ్చుకున్న పెట్రోలును తల్లీ కొడుకుపైన పోసి లైటర్ వెలిగించారు. అక్కడ్నుంచి తప్పించుకుని పరారయ్యారు. గీత, హేమకుమార్‌ను మంటల నుంచి స్థానికులు కాపాడి రుయాలో చేర్పించారు. జరిగిన ఘటనపై అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితురాలు కుమారిని లెప్రసీ ఆస్పత్రి వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు

నలుగురు ఇరిగేషన్ డీఈలకు పదోన్నతి

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జలవనరుల శాఖలో డీఈలుగా పనిచేస్తున్న నలుగురికి ఈఈలుగా తాత్కాలిక పదోన్నతి లభించింది. పదోన్నతిపై వారిని వేర్వేరు చోట్లకు ప్రభుత్వం బదిలీ చేసింది. తెలుగుగంగ ప్రాజెక్టు నాయుడుపేట సబ్ డివిజన్‌లో డీఈగా పనిచేస్తున్న వి.గజేంద్రరెడ్డి ఈఈగా పదోన్నతిపై నెల్లూరు 2వ ఎస్‌బీ డివిజన్‌కు బదిలీ అయ్యారు. తెలుగు గంగ ప్రాజెక్టు శ్రీకాళహస్తి క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ డీఈ ఎస్.వేణుగోపాల్ ఈఈగా నంద్యాల ఎస్ఆర్‌బీసీ రెండవ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీరుగా బదిలీ అయ్యారు. కడప హైడ్రాలజీ డివిజన్ పరిధిలో తిరుపతి సబ్ డివిజన్‌కు డీఈగా వున్న టి.సురేంద్ర రెడ్డి ఈఈగా పదోన్నతి మీద కడప జిల్లా పులివెందుల జీఎన్ఎస్ఎస్ 7వ డివిజన్‌కు బదిలీ అయ్యారు. తెలుగుగంగ ప్రాజెక్టు శ్రీకాళహస్తి 3వ సబ్ డివిజన్‌లో డీఈగా పనిచేస్తున్న పి.చిన్నయలింగం ఈఈగా పదోన్నతిపై కడప కన్‌స్ట్రక్షన్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీరుగా బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 11 మంది డీఈలకు పదోన్నతులు లభించగా వారిలో నలుగురు జిల్లాకు చెందిన వారు. ఈ మేరకు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.


ఆగస్టు 15 నుంచి మహిళలకు

ఉచిత బస్సు ప్రయాణం



తిరుమల, జూన్12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మహిళలు ఎదురుచూస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మొదలువుతుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారిని గురువారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తున్నారన్నారు. శ్రీవారి ఆశీస్సులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా రైతులకు ఉండాలని ప్రార్థించానన్నారు.

జాతీయ స్మారకాలుగా గొట్టిప్రోలు, చింతకుంట!



● కేంద్రం చర్యలు చేపట్టిందన్న డాక్టర్ వీరాంజనేయులు

నాయుడుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మండలంలోని గొట్టిప్రోలు, కడప జిల్లాలోని చింతకుంటను జాతీయ స్మారకాలుగా గుర్తించేందుకు కేంద్ర సాంస్కృతిక, పురావస్తు శాఖ చర్యలు చేపట్టిందని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చింతకుంట, గొట్టిప్రోలును జాతీయ స్మారకాలుగా గుర్తించాలని ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశామన్నారు. ప్రధానమంత్రి కార్యాలయ సూచన మేరకు కేంద్ర సాంస్కృతిక, పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ బాడీజర్ కడప జిల్లాలోని చింతకుంట ప్రాచీన రాతిచిత్రాలు, తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం గొట్టిప్రోలులో ఉన్న పురాతన సంపదను జాతీయ స్మారకాలుగా గుర్తించేందుకు చర్యలు ప్రారంభించారన్నారు. చింతకుంటలోని ఆదిమానవుల శిలా రేఖాచిత్రాలకు, గొట్టిప్రోలు కోటదిబ్బకు మన చరిత్ర ఉందని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు పేర్కొన్నారు.



గొట్టిప్రోలులో పురావస్తుశాఖ తవ్వకాలలో బయటపడ్డ విగ్రహం, కోటదిబ్బ